Visakha Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

V A S BHASKAR
+91 9063233197
vas.bhaskar@yahoo.co.in
EPF
ESIC
LABOUR OFFICE
PSARA LICENCES
CLIENT AUDITS
SECURITY SERVICES
PAYROLL

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 274 విశాఖపట్నం, 18 ఆగస్టు 2024 ఆదివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## ముప్పు పొంచి ఉంది.. గ్లోబల్ సౌత్ సమ్మిట్‌లో ప్రధాని మోదీ ఆందోళన



ఆరోగ్య భద్రత, ఆహార భద్రత, ఇంధన భద్రత, సాంకేతిక విభజన, ఉగ్రవాదం వంటి సవాళ్లను ఎదుర్కోవడానికి గ్లోబల్ సౌత్ దేశాలు ఏకం కావాలని భారత ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. శనివారం జరిగిన గ్లోబల్ సౌత్ సమ్మిట్‌లో వర్చువల్ కాన్ఫరెన్స్‌లో ప్రధాని మోదీ పాల్గొన్నారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా అనిశ్చితి వాతావరణం నెలకొని ఉందన్నారు. అటువంటి పరిస్థితిలో, గ్లోబల్ సౌత్ దేశాలు ఈ ప్రాథమిక సమస్యలపై తీవ్రంగా దృష్టి పెట్టాలన్నారు ప్రధాని మోదీ.

మూడవ వాయిస్ ఆఫ్ గ్లోబల్ సౌత్ సమ్మిట్ ప్రారంభ సెషన్‌ను ఉద్దేశించి ప్రధాని మోదీ మాట్లాడారు. అయా దేశాల మధ్య పరస్పర వాణిజ్యం, సమ్మిళిత వృద్ధి అవసరమన్నారు. స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను, సామర్థ్యం మేరకు ముందుకు తీసుకెళ్లడానికి గ్లోబల్ సౌత్‌తో కలిసి పనిచేయడానికి ఎదురుచూస్తున్నామన్నారు ప్రధాని. సోషల్ ఇంపాక్ట్ ఫండ్‌కు భారతదేశం 25 మిలియన్ డాలర్ల తొలి విరాళాన్ని ఇస్తుందని ఆయన చెప్పారు.

"గ్లోబల్ సౌత్‌లోని దేశాలు ఐక్యంగా ఉండాలని, ముఖ్యమైన సమస్యలపై ఏకతాటిపై నిలవాల్సిన అవసరం నేటి కాలానికి ఉందని ప్రధాని మోదీ అన్నారు. ఈ దేశాలు పరస్పరం శక్తిగా మారాలి. ఒకరి అనుభవాల నుండి మరొకరు నేర్చుకుందాం. మన సామర్థ్యాలను పంచుకుందాం. ఇండియా స్టాక్ లేదా డిజిటల్ ఐడీ, చెల్లింపులు వంటి వాటిని పంచుకునేందుకు గ్లోబల్ సౌత్‌కు చెందిన 12 మంది భాగస్వాములతో ఒప్పందాలు (మిగతా 2లో)

## అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేలను ఉద్దేశించి స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆసక్తికర వ్యాఖ్యలు



ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు తిరుపతిలో మీడియాతో మాట్లాడుతూ, అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేలను ఉద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేలను ప్రజలు నిలదీయాలని కోరారు. ప్రతిపక్ష వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వస్తే తప్పకుండా వారికి మాట్లాడే అవకాశం ఇస్తానని చెప్పారు.

ఇక జగన్ ప్రతిపక్ష హోదాపై చట్టపరిధిలో ఉన్నట్లుగానే వ్యవహరించడం జరుగుతుందని ఈ సందర్భంగా స్పీకర్ తెలియజేశారు. అలాగే ఈ అసెంబ్లీ ఎన్నికల్లో కొత్తగా ఎన్నికైన 80 మంది ఎమ్మెల్యేలకు త్వరలోనే శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు.

దీనిలో భాగంగా రాజకీయ విలువలు, ప్రజా సేవ, సామాజిక బాధ్యతపై వారికి అవగాహన కల్పిస్తామని అన్నారు. ఇక రాష్ట్రంలో ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం రావడంతో తిరిగి మంచి రోజులు వచ్చాయన్నారు. గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని, వచ్చే (మిగతా 2లో)

## వైసీపీకి గుడ్ బై చెప్పిన ఆళ్ల నాని



ఏలూరు, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ మాజీ ఉప ముఖ్యమంత్రి, వైసీపీ కీలక నేత ఆళ్ల నాని సంచలన ప్రకటన చేశారు. వైసీపీ నుంచి వైదొలుగుతున్నట్లు స్పష్టం చేశారు. గతంలో పదవులకు రాజీనామా చేశానని, ప్రస్తుతం పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రిజైన్ చేసినట్లు వెల్లడించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ వ్యక్తిగత కారణాలతో వైసీపీకి రాజీనామా చేశానని తెలిపారు. పార్టీకి, పార్టీ పదవులకు రాజీనామా వెనక పూర్తిగా వ్యక్తిగత కారణాలే ఉన్నాయని వివరించారు.

ఏలూరులో వైసీపీ కార్యాలయానికి సంబంధించి లీజు గడువు ముగిసిందని ఆళ్ల నాని చెప్పారు. దీంతో అక్కడ పార్టీ కార్యాలయం కోసం ఏర్పాటు చేసిన షెడ్లను కూల్చేశామని తెలిపారు. స్థలం యజమాని అనుమతితో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిపామని, ఆ తర్వాత షెడ్లను తొలగించి స్థలాన్ని అప్పగించామని వివరించారు.

## ఏపీలో మరో 7 విమానాశ్రయాల ఏర్పాటే లక్ష్యం

దిల్లీ: ఏపీలోని ఏడు విమానాశ్రయాలను 14కు విస్తరించాలనేదే తన లక్ష్యమని కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు అన్నారు. రాజమహేంద్రవరం, విజయవాడ, కడప విమానాశ్రయాల్లో టెర్మినల్ సామర్థ్యం పెంపు పనులపై సీఎం చంద్రబాబుతో సమీక్ష చేసినట్లు తెలిపారు. నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని సీఎం సూచించారని తెలిపారు. దిల్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశం అనంతరం రామ్మోహన్ నాయుడు మీడియాతో మాట్లాడారు. ఏపీలో కొత్త విమానాశ్రయాలు ఏర్పాటుకు భూమిని గుర్తిస్తే తమ శాఖ తరఫున సహకారం అందిస్తామన్నారు. శ్రీకాకుళం, దగదర్తి, కుప్పం, నాగార్జునసాగర్‌లో విమానాశ్రయాల ఏర్పాటుకు గుర్తించినట్టు మంత్రి వివరించారు.

ఈ విషయంలో విమానయానశాఖ, రాష్ట్రప్రభుత్వం కలిసి ముందుకెళ్తాయన్నారు. విమానాశ్రయాల్లో మౌలికసదుపాయాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. కొత్త ప్రాంతాల్లో భూమి, సాంకేతిక అంశాలు పరిశీలిస్తామన్నారు. పుట్టపర్తి విమానాశ్రయాన్ని ప్రభుత్వ సంస్థగా మార్చేందుకు సీఎంతో చర్చించినట్టు తెలిపారు. ప్రైవేటు విమానాశ్రయ నిర్వాహకులతో చర్చించాల్సి ఉందన్నారు. పౌరవిమానయాన సంస్థగా మారిస్తే సాధారణ కార్యకలాపాలు



సాగించవచ్చన్నారు. ఏపీని లాజిస్టిక్ హబ్‌గా చేయాలనేది చంద్రబాబు ఆలోచన అని, లాజిస్టిక్ హబ్‌గా చేయడంలో విమానాశ్రయాల పాత్ర కీలకమన్నారు.

## రక్షా బంధన్ పండగతో అన్నా చెల్లెళ్ళ అనుబంధం మరింత బలపడుతుంది



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రక్షా బంధన్ పండగ ద్వారా అన్నా చెల్లెళ్ళ అనుబంధం మరింత బల పడుతుందని సెంచురియన్ యూనివర్సిటీ చాన్సలర్ ప్రొఫెసర్ జీ.ఎస్.ఎన్. రాజు అన్నారు.

విశాఖలోని ప్రజాపిత బ్రహ్మ కుమారీలు ఆధ్వర్యంలో శనివారం రక్షాబంధన్ వేడుకలను డాబాగార్డెన్స్ వి.జే.ఎఫ్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించారు. సెంచురియన్ యూనివర్సిటీ చాన్సలర్ ప్రొఫెసర్ జీ.ఎస్.ఎన్ రాజు మాట్లాడుతూ విశాఖ లో ఏటా బ్రహ్మకుమారి సంస్థ ద్వారా రాఖీ పౌర్ణమి వేడుకలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. రక్షా బంధన్ పండగ ద్వారా అన్నా చెల్లెళ్ళ అనుబంధం మరింత బల పడుతుందన్నారు. పూర్వ కాలంలో నుంచి రక్షా బంధన్ పండగ మొదలయిందన్నారు.బ్రహ్మ కుమారీ సంస్థ ప్రతినిధి బి.కె. రామేశ్వరి మాట్లాడుతూ దుర్గుణాలు, వ్యసనాలకు మానవులు బానిస అవుతున్నారని, ఇతరులను రక్షించలేని స్థితిలో ఉన్నారన్నారు. నూతన నవ ప్రపంచంలో మానవులకు జ్ఞానం అందించాల్సి ఉందన్నారు. పరమేశ్వరుడు స్వరూపం ఆలయాలు, సృష్టిలో వుందన్నారు ప్రకృతి ధర్మం అధిగమించరాదని సూచించారు. దేశంలో ఉత్తరాన రాఖీ పౌర్ణమి, దక్షిణంలో జంధ్యాల పౌర్ణమిగా జరుపుకుంటారని తెలిపారు. యుద్ధానికి వెళ్ళే ముందు వీరులకు మహిళలు రక్షా బంధన్ కడతారన్నారు.పవిత్రత ద్వారానే భారత్ అగ్ర రాజ్యంగా అవతరిస్తుందన్నారు. ఆధ్యాత్మిక పుణ్య భూమిలో పలు పర్వ దినాలలో ప్రజలు సంతోషంగా జరుపుకుంటారని తెలిపారు. రక్షా బంధన్ ద్వారా ప్రేమ, అనురాగం, ఆప్యాయత వెల్లి విరుస్తాయన్నారు. మాటలలో మాధుర్యం వుండాలని, ఇతరులను నిందించరాదన్నారు. సింహాచలం దేవస్థానం మాజీ ధర్మకర్త గంట్ల శ్రీనుబాబు రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలిపారు. బ్రహ్మ కుమారీ సంస్థ ఏటా ముందుగా జర్నలిస్టులతో రాఖీ వేడుకలు జరుపుకోవడం జరుగుతుందని గుర్తు చేశారు. పరమాత్ముడు ప్రజలను కరుణించాలంటే పర్వ దినాలు ఎంతయినా అవసరం అన్నారు. ప్రజలు దైవ కార్యక్రమాలకు సమయం కేటాయించాలని కోరారు. విజెఎఫ్ మాజీ ఉపాధ్యక్షులు, ప్రముఖ కొరియో గ్రాఫర్ నాగరాజు పట్నాయక్ మాట్లాడుతూ బ్రహ్మకుమారి సంస్థ ప్రతి సంవత్సరం జర్నలిస్టులను రాజస్థాన్ కు ఉచితంగా తీసుకువెళ్లి వివిధ అంశాలపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడంపై ధన్యవాదాలు తెలిపారు.మీడియా సమావేశంలో బ్రహ్మ కుమారీస్ సంస్థ సభ్యులు సిద్ధు, సునీత,బి.కే.సత్యవతి అనూరాధ, భవాని, సుమ, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

## బహుళ నైపుణ్యాలతో యువత సుసంపన్నం కావాలి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): బహుళ నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎన్.కిషోర్ బాబు అన్నారు. శనివారం ఏయూ ఇంజనీరింగ్ కళాశాల వై.వి.ఎస్ మూర్తి ఆడిటోరియంలో నిర్వహించిన ఏయూ స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్(ఏయూ సిబ్) బిబిఏ విద్యార్థుల గ్యాడ్యుయేషన్ డే వేడుకలను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతీ విద్యార్థికి అభివృద్ధికి కారకులుగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నిలుస్తారన్నారు. వారి నిస్వార్థ సేవలు, కృషిని గుర్తుంచుకోవాలన్నారు. విద్యార్థులు ఫైనాన్షియల్, మార్కెటింగ్, హెచ్.ఆర్ స్కిల్స్‌ను కలిగి ఉండాలన్నారు.

ఏయూ సిబ్ గౌరవ సంచాలకులు ఆచార్య పి.విశ్వనాథం మాట్లాడుతూ అభ్యసనం నిరంతర ప్రక్రియగా కొనసాగాలన్నారు. ఇక్కడ వర్సిటీలో చదువుకున్న కాలంలో నేర్చుకున్న అంశాలకు మరింత జ్ఞానాన్ని నిరంతరం జోడిస్తూ ముందుకు సాగాలన్నారు. నిరంతరం అభ్యసనంతోనే మెరుగైన అవకాశాలు లభిస్తాయన్నారు. కోర్సు పూర్తిచేసిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మహంకాళి ఉద్యోగ్ లిమిటెడ్, ఇండియా జోనా ఆన్‌లైన్ కామర్స్ సంస్థల నిర్వాహకులు హర్ష్ పగారియా, భావన పగారియా, ఏయూ సిబ్ ఆచార్యులు తదితతరులు ప్రసంగించారు.

## బెంగాల్ హత్యాచార ఘటనలో ట్విస్ట్




కోల్‌కతా: పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలోని ఆర్‌జీ కార్ వైద్య కళాశాల ఆసుపత్రిలో జూనియర్ వైద్యురాలిపై హత్యాచార ఘటనలో ఎన్నో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. అవన్నీ ప్రజలను ఎంతో ఆందోళనకు, వారి ఆగ్రహానికి గురయ్యేలా చేశాయి. అయితే ఆ విస్తుగొలిపే విషయాలు నిజం కాదని కోల్‌కతా పోలీసులు తోసిపుచ్చారు.

ఆ జూనియర్ వైద్యురాలి పోస్టుమార్టం ప్రక్రియ మొత్తం మేజిస్ట్రేట్ ఎదుట జరిగింది. దానిని మొత్తం వీడియో తీశారు. అందులో ఎక్కడా కూడా ఆమె శరీరంలో ఎముకలు విరిగినట్లు ప్రస్తావించలేదు.

ఒక దశలో ఆమెపై సామూహిక అత్యాచారం జరిగిందన్న వార్తలు వచ్చాయి. ఆమె శరీరంలో 150 మిల్లీగ్రాముల వీర్యం ఉన్నట్లు పోస్టుమార్టంలో గుర్తించారని వాటి సారాంశం. ఆమె తల్లిదండ్రులు కోర్టులో వేసిన పిటిషనే ఈ సమాచారానికి మూలమని పలు కథనాలు ఉటంకించాయి. దీనిపై కోల్‌కతా పోలీస్ చీఫ్ వినేశ్ గోయల్ మాట్లాడుతూ.." 150 ఎంజీ వీర్యం గుర్తించినట్లు కొందరు చెప్పారు. వారికి ఇలాంటి సమాచారం ఎక్కడ దొరుకుతుందో తెలియడం లేదు. ఇది మీడియాలో వివిధ రూపాల్లో చక్కర్లు కొడుతోంది. ప్రజల్లో గందరగోళం సృష్టించేందుకే ఇలాంటి ప్రయత్నాలు జరుగుతున్నాయి" అని ఆయన అసహనం వ్యక్తంచేశారు.

జూనియర్ వైద్యురాలి మృతి ఘటనను అసహజ మరణంగా నమోదు చేయడం పలు అనుమానాలకు తావిస్తోందని కలకత్తా హైకోర్టు వ్యాఖ్యానించింది. అలాగే ఆసుపత్రి యంత్రాంగం కేసు నమోదు చేయకపోవడాన్ని ప్రశ్నించింది. మృతి ఘటనలో ఎటువంటి ఫిర్యాదు అందనప్పుడు పోలీసులు దాన్ని తొలుత అసహజ మరణంగానే నమోదు చేస్తారు. ఎవరైనా ఫిర్యాదు చేసినా, పోస్ట్‌మార్టం నివేదిక ఆధారంగా అది హత్యా, ఆత్మహత్యా అనేది ప్రస్తావిస్తారు. అసహజ మరణంగా కేసు నమోదు చేయడంపైనా, విమర్శలు రావడంపైనా గోయల్ స్పందించారు. "ఎలాంటి ఫిర్యాదు లేనప్పుడు అలా నమోదు చేయడం చాలా సహజం. అసహజ మరణంగా నమోదు చేయడం ద్వారా విషయాన్ని దాచిపెట్టి, ఆత్మహత్యగా చూపించాలని అనుకుంటున్నామని ఎందుకు చెప్తున్నారో" అని ఆగ్రహం వ్యక్తంచేశారు.

సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోన్న కొన్ని పోస్టులు సహచర వైద్యుల్ని అనుమానితులుగా (మిగతా 2లో)

## పిల్లలకు మత్తు ఔషదాలు విక్రయిస్తే కఠిన చర్యలకు సిఫారసులు




విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): పిల్లలకు మత్తు ఔషదాలు విక్రయించే ఎంతటి వారినైనా ఉపేక్షించకుండా కఠిన చర్యలు చేపట్టేలా రాష్ట్ర ప్రభుత్వానికి, విశాఖ జిల్లా డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ అధికారులకు వివిధ సిఫారసులు చేసేందుకు నిర్విరామ డేగ కళ్ళతో పర్యవేక్షణ జరుపుతున్నట్టు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు, సభ్యులు గొండు సీతారాంలు అన్నారు.

సూర్యబాగ్ జీవీఎంసీ జోన్ 4 కార్యాలయ సెమినార్ హాల్లో శనివారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్(ఏపి ఎస్సిపిసిఆర్), విశాఖ జిల్లా డ్రగ్ అడ్మినిస్ట్రేషన్‌ల సంయుక్త ఆధ్వర్యాన బాలలకు మత్తు ఔషదాల నియంత్రణ లో జిల్లా మందుల దుఃఖానాల యజ మానులతో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి జిల్లా డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్. విజయ కుమార్ అధ్యక్షత వహించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్(ఏపి ఎస్సిపిసి ఆర్) చైర్ పర్సన్ కేసలి అప్పారావు, సభ్యులు గొండు సీతారాంలు మాట్లాడుతూ పెద్దలు తోడు లేకుండా, అలాగే వైద్యుల సిఫార్సు చీటీలు లేకుండా వచ్చే పిల్లలకు కొరెక్స్ వంటి దగ్గు మందులు, ఆల్ప్రాజోలం 0.25, 0.5 ఎం.జి. బెంజోడియా జెపినిస్, డయా జెపం, నైట్రా జెపం, అల్ప్రెక్స్ 0.25, రెస్టిల్ 0.25 వంటి ఔషదాలె కాకుండా ఒపియోయిడ్స్, మోర్ఫెయిన్, కోడైన్, ఫెంటాలైనేటిక్ వంటి మత్తు ఇంజక్షన్లు అమ్మకం చట్ట విరుద్ధం అయినప్పటికీ వీటిని విక్రయిస్తున్నట్టు తమ కమిషన్ కు ఎన్నో ఫిర్యాదులు అందుతుండడం దురదృష్టకరమని అన్నారు. ఇటువంటి అమ్మకాలు జరిపే షాపుల యజమానులపై చట్ట ప్రకార చర్యలతో పాటు క్రిమినల్ చర్యలు చేపట్టేందుకు తమ కమిషన్ సిద్ధంగా ఉందని అన్నారు.

రాష్ట్రంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సూచనలతో బాలలకు మత్తు పదార్థాలు, ఔషదాలను దూరం చేసి ఉజ్వల భవిష్యత్తుకు నాంది పలికే ఏకైక లక్ష్యంతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఇటువంటి అవగాహనా సదస్సులు, సమావేశాలు, కళా జాతాలు నిర్వహించేలా (మిగతా 2లో)

## (మొదటి పేజీ తరువాయిలు)

### ముప్పు పొంచి ఉంది.. గ్లోబల్ సౌత్ సమ్మిట్‌లో ప్రధాని మోదీ ఆందోళన

కుదుర్చుకున్నట్లు" ప్రధాని మోదీ తెలిపారు.

ఈ సమయంలో, ఉగ్రవాదం, తీవ్రవాదం మరియు వేర్పాటువాద సవాళ్లను కూడా ప్రధాని వివరంగా ప్రస్తావించారు. అవన్నీ మనకు ముప్పుగా మిగిలిపోతున్నాయని అన్నారు. ఐక్యత ద్వారానే వీటిని ఎదుర్కోగలమన్న ఆయన, అభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చించేందుకు వాయిస్ ఆఫ్ గ్లోబల్ సౌత్ సదస్సు వేదికగా మారిందన్నారు. జీ20కి భారత నాయకత్వంలో, గ్లోబల్ సౌత్ అంచనాలు, ఆకాంక్షలు, ప్రాధాన్యతల ఆధారంగా ఒక ఎజెండాను రూపొందించామని ప్రధాని మోదీ అన్నారు. అభివృద్ధి-ఆధారిత దృక్పథం నుండి భారతదేశం జీ20ని ముందుకు తీసుకువెళ్లింది. గ్లోబల్ సౌత్ బలం దాని ఐక్యతలో ఉంది. ఈ ఐక్యత, బలంతో కొత్త దిశలో పయనిస్తామని ప్రధాని మోదీ ఆశాభావం వ్యక్తంచేశారు.

కోవిడ్-19 ప్రభావం నుంచి ప్రపంచం ఇంకా పూర్తిగా బయటపడలేదని ప్రధాని మోదీ గుర్తు చేశారు. మరోవైపు, యుద్ధాలు మన అభివృద్ధి ప్రయాణాన్ని తీవ్రంగా ప్రభావితం చేశాయి. సవాళ్లను సృష్టించాయి. అలాగే వాతావరణ మార్పుల సవాళ్లను ఎదుర్కోవడమే కాకుండా ఆరోగ్య భద్రత, ఆహార భద్రత, ఇంధన భద్రతపై కూడా ఆందోళన చెందుతున్నామని ఆయన అన్నారు.

### అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేలను ఉద్దేశించి స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆసక్తికర వ్యాఖ్యలు

ఐదేళ్లలో రాష్ట్రానికి పునర్వైభవం రావాలని శ్రీవారిని మనస్ఫూర్తిగా కోరుకున్నానని అయ్యన్నపాత్రుడు తెలిపారు.

### బెంగాల్ హత్యాచార ఘటనలో ట్విస్ట్.. పోలీసులు ఏం చెప్పారంటే..?

పేర్కొన్నాయి. ఆమె తల్లిదండ్రులు కొన్ని పేర్లతో కూడిన జాబితాను సీబీఐకు ఇచ్చినట్లు పేర్కొన్నాయి. ఒక్క వాలంటీర్ పేరు మినహా ఇప్పటివరకు ఏ ఏజెన్సీ కూడా ఇతర అనుమానితుల పేర్లను రికార్డుల్లో నమోదు చేయలేదు. అలాగే ఈ కేసులో పెద్ద వ్యక్తుల ప్రమేయం ఉందంటూ వచ్చిన వార్తలను తోసిపుచ్చారు. ఇక, ఆ జూనియర్ డాక్టర్ పేరుతో ఉన్న ధ్రువీకరించని ఒక ప్రిస్క్రిప్షన్ కాపీ వైరల్ అయింది. ఈ లీక్.. అత్యాచార కేసుల్లో బాధితురాలికి సంబంధించి ఎలాంటి వివరాలు బయటకు వెల్లడించకూడదన్న సుప్రీంకోర్టు ఆదేశాలను ఉల్లంఘించడమే అవుతుందని పలువురు ప్రశ్నిస్తున్నారు.

ఇదిలాఉంటే.. పోస్ట్ గ్రాడ్యుయేషన్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఆ జూనియర్ వైద్యురాలు గత వారం రాత్రి సమయంలో ఆసుపత్రిలో విధుల్లో ఉన్నారు. ఆ మరుసటి రోజు ఉదయం ఆసుపత్రి సెమినార్ హాలులో అర్ధనగ్న స్థితిలో శవమై కనిపించారు. ఈ కేసులో పోలీసు వాలంటీర్ అయిన నిందితుడు సంజయ్ రాయ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ప్రస్తుతం ఈ కేసును కలకత్తా హైకోర్టు.. సీబీఐకి బదిలీ చేసింది. మరోవైపు ఆదివారం కల్లా ఈ కేసు దర్యాప్తు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ.. పోలీసులు, సీబీఐకి అల్టిమేటం ఇచ్చారు. నిందితుడికి ఉరిశిక్ష విధించాలని ఆమె డిమాండ్ చేశారు.

### పిల్లలకు మత్తు ఔషదాలు విక్రయిస్తే కఠిన చర్యలకు సిఫారసులు

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సమాయత్తమవుతున్నట్టు,అప్పారావు,సీతారాంలు తెలిపారు.

జిల్లా ఔషధ నియంత్రణ విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్.విజయకుమార్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాలు సూచనలతో అన్ని మెడికల్ దుఖానాల వద్ద సిసి కెమెరా వ్యవస్థలు ఏర్పాటుతో పాటు బాలలకు మత్తు ఔషదాలు అమ్మకం జరపబోమని ప్రతీ షాప్ ఎదుట అందరికీ కనిపించేలా ప్రత్యేక స్టిక్కర్లు,బోర్డులు అతికించేందుకు చర్యలు చేపడతామని అన్నారు, శత శాతం మత్తు మందులు అమ్మని జిల్లాగా విశాఖను తీర్చిదిద్దేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు,పౌర సంఘాల సమన్వయంతో వివిధ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని అన్నారు,అనంతరం జిల్లా డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ రూపొందించిన బాలల బంగారు భవితకు డ్రగ్స్ శాఖ చేయూత పేరిట రూపొందించిన కర పత్రాన్ని ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఐ.సి.డి.ఎస్.ప్రాజెక్ట్ డైరెక్టర్ జయదేవి,జిల్లా బాలల సంరక్షణ అధికారి లక్ష్మీ,జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యురాలు మండ రజని, డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ ఇన్స్పెక్టర్లు ఎం.శ్రీనివాసరావు (సేల్స్), వి.అభిప్రియారావు (మాన్యుఫాక్చరింగ్), కూన కళ్యాణి,విశాఖ నగరానికి చెందిన సుమారు రెండు వందల మంది డ్రగ్గిస్ట్,కెమిస్ట్ లు పాల్గొన్నారు.

### మక్కువలో మంత్రి సంధ్యారాణి కి ఘన స్వాగతం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** మంత్రి అయిన తర్వాత మొదటి సారిగా మండల కేంద్రం మక్కువ విచ్చేసిన మంత్రి సంధ్యారాణికి మండల ప్రజానీకం ఘన స్వాగతం పలికారు. టీడీపీ ఎమ్మెల్యేగా, మరియు మంత్రి స్థానంలో మండల కేంద్రానికి సంధ్యారాణి రాకతో పసుపు సైనికులు, మిత్రపక్షాలు కళ్ళల్లో ఆనందంమజ్జి గౌరమ్మ తల్లి గుడి నుండి 4 రోడ్లు కూడలి వరకు ర్యాలీ సాగింది. దారిపొడవునా పూలవర్షం కురిపిస్తూ, నృత్యాలు చేసిన మక్కువ ప్రజానీకం నా గెలుపులో భాగం పంచుకొన్న సొంత మండలంలోని ప్రజల కళ్ళల్లో ఆనందం చూసి భావోద్వేగానికి లోనైన మంత్రి సంధ్యారాణి18 సంవత్సరాలుగా ఎమ్మెల్యే లేకున్నా పార్టీని విడిచిపెట్ట కుండా నా వెన్నంటే అండగా ఉన్న ప్రతీ ఒక్కరికీ నా ధన్య వాదములు తెలియజేసారు.మంత్రి సంధ్యారాణి దారి పొడవునా అభివాదం చేస్తూ ఇకపై మీ కష్ట సుఖాల్లో మీకు అండగా ఉంటానంటూ భరోసా మంత్రి సంధ్యారాణి ఇచ్చారు.

## హాస్పటల్స్‌లో వైద్య ఆరోగ్య సమస్యలు మెరుగుపరచి గిరిజనులు మెరుగైన వైద్యం అందించాలని.

### రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రివర్యులను కలసి వినతిపత్రం అందించిన బీజేపీ నాయకులు



**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):** అల్లూరి జిల్లాబీజేపీ నాయకులు శనివారం రాష్ట్ర ఆరోగ్యాశాఖ మంత్రివర్యులను కలసి గిరిజన ప్రాంత ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలలో తలెత్తుతున్న పలుసమస్యలపై వినతి పత్రం అందజేశారు. బీజేపీ నాయకులు హెల్త్ మినిస్టర్ తో మాట్లడుతూ గిరిజనులు సమయానికి సరైన వైద్యం అందక మత శిశు మరణాలతో పాటు సాధారణ మరణాలు ఎక్కువగా సంభవి%శి%స్తున్నాయి. అని మరణాలు సంభవించడానికి గల కారణాలు మంత్రివర్యులు వివరిస్తూ ఏజెన్సీ హాస్పటల్స్ లో. వైద్య సిబ్బంది ఉన్న రోగి తాలూకా సమస్యలకు గుర్తించింది వైద్యం చేసే సామర్థ్యంఇక్కడి హాస్పటల్స్‌లేకనే మైదనా ప్రాంతంలో ఉన్న కేజీహెచ్ వంటి హాస్పటల్స్ వెళ్ళేలోపే మనిషి శవంగా తిరిగి రావాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది అని చాలా చోట్ల వైద్య సిబ్బంది కొరత కూడ ప్రధాన కారణం ఏజెన్సీ ప్రాంతం చింతపల్లి.జీకే వీధి కోయ్యూరు వంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో హెల్ప్ డెస్క్ పాడేరు హాస్పటల్ నందు కిడ్నీ పెసెంట్లకు డయాలసిస్ వార్డుఏర్పాటు ఇక్కడే డయాలసిస్ చేసేల చర్యలు తీసుకోవాలని మరియు ఎవరైతే రక్త హీనతతో సికిల్ సెల్ ఎనీమియా తో బాధపడుతున్నారో వారికి కూడా హాస్పటల్స్‌లో మందులు అందుబాటులో వుంచి సకాలంలో వైద్యం అందించే స్పెషాలిటీ మౌలిక సదుపాయాలు అందుబాటులోకి తేవాలని కోరడం జరిగింది ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు సానుకూలంగా స్పందించి గిరిజన ప్రాంతం అంతటా డోలి మోతలు నివారణ చర్యల తీసుకోవడంలో భాగంగా రోడ్ల నిర్మాణం తో పాటు మొబైల్ అంబులెన్స్. సౌకర్యం మరియు గర్భిణీ స్త్రీలకు ప్రసూతి విభాగ కేంద్రాలు త్వరలో ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది అని అల్లూరి జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు బో%శి%డ్ల చిరంజీవి. యువ మోర్చ జిల్లా జనరల్ సెక్రటరీ. కకూరు శేఖర్ రాష్ట్ర మోర్చకార్యవర్గ సభ్యులు కదుల్ల శ్రీను ఓబీసీ మోర్చ . జిల్లా అద్యక్షులు కాకరాపల్లి సుబ్రమణ్యం. ఎస్సీ మోర్చరాష్ట్ర సెక్రెటరీ పెనుమాక రవికుమార్ పత్రిక ప్రకటన లో తెలియజేశారు.

## బాల్య వివాహాలు వద్దు చదువే ముద్దు



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** బాల్య వివాహాలు వద్దు.. చదువే ముద్దు అని జిల్లా బాలల సంరక్షణ అధికారి అల్లు సత్యనారాయణ అన్నారు. శనివారం పార్వతీపురంలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లా బాలల సంరక్షణ విభాగం బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా బాలల సంరక్షణ అధికారి అల్లు సత్యనారాయణ మాట్లాడుతూ బాల్య వివాహాల నిరోధకం చట్టం 2006 ప్రకారం అమ్మాయి వయస్సు 18 సంవత్సరాలు, అబ్బాయి వయస్సు 21 సంవత్సరాలు లోపు పెళ్లి చేస్తే చట్టరీత్యా నేరమన్నారు. బాల్య వివాహాలను ప్రోత్సహించిన లేదా పెళ్లి చేసిన లక్ష రూపాయలు జరీమానా, రెండు సంవత్సరాలు జైలు శిక్ష ఉంటుందని తెలిపారు. బాల్య వివాహాలు వలన కలిగే ఆరోగ్య. ఆర్థిక, సామాజిక అనారోగ్యాలను తెలిపారు.ఆరోగ్య పరంగా అనేక నష్టాలు కలుగుతాయని చెప్పారు. బాల్యవివాహాలు ఎక్కడైనా జరిగినట్లయితే ఆ గ్రామంలో మహిళా సంరక్షణ కార్యదర్శి ( మహిళా పోలీస్)కి లేదా పిల్లల సహాయ వాణి టోల్ ఫ్రీ నెంబర్ 1098 తెలియజేయాలని కోరారు.ప్రొటెక్షన్ ఆఫీసర్ యస్ . ప్రసాద రావు మాట్లాడుతూ కౌమార దశలో తీసుకోవలసిన పౌష్టిక ఆహారం గురుంచి, చెడు స్పర్శ, మంచి స్పర్శ గురించి అవగాహ కల్పించారు.ఈ కార్యక్రమములో ఒ. ఆర్ .డబ్లుయ్ ఆర్ . హరికృష్ణ, పాఠశాల ప్రాధానోపాధ్యాయులు ప్రసాద్, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆదివారం 18 -08-2024

క్రోధి నామ సంవత్సరము

దక్షిణాయణం, వర్షరుతువు

శ్రావణ మాసం

| | |
|---|---|
| తిథి | : శు. చతుర్దశి రా. 02.51 |
| నక్షత్రం | : ఉత్తరాషాఢ ఉ. 10.01 |
| వర్జ్యం | : ప. 01.53 ల 03.27 |

### ప్రజల సమస్యల పరిష్కారం పట్ల అధికారులు చొరవ చూపాలి




**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ప్రజలు పరిస్కారం పట్ల అధికారులు చొరవ చూపాలని గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి అన్నారు. శనివారం మక్కువ మండల కార్యాలయం లో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మంత్రి సంధ్యారాణి మాట్లాడుతూ మన ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు గ్రామ స్వరాజ్యం తోనే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి సాధ్యం అని ముఖ్య మంత్రి కలలు సాకారం కావాలంటే ముఖ్యంగా మండల అధికారుల సహాయ సహకారాలు ఎంతో అవసరం అని, మండల అధికారులందరూ కలిసి కట్టుగా వుండి మండల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని చెప్పారు. గ్రామాల్లో అభివృద్ధికి రాజకీయ నాయకులు కూడా అధికారులకు తోడ్పాటు అందించి కలిసి కట్టుగా గ్రామీణ అభివృద్ధికి దోహదపడాలని మంత్రి సంధ్యారాణి తెలిపారు.అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వ సమావేశాలకు విధిగా సమయపాలన పాటించాలని సూచించారు. ప్రజలకు అవసరమైన విషయాలు గురించి చర్చించాలని, అధికారులు ప్రజా సమస్యల పరిష్కారం పట్ల శ్రద్ధ చూపాలని మంత్రి ఆదేశించారు.అనంతరం శాఖల వారిగా అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి సంధ్యారాణి ప్రధానమైన విధ్యుత్,రెవెన్యూ, హౌసింగ్,శానిటేషన్, రక్షిత మంచినీరు, ప్రజారోగ్యం తో పాటు అత్యవసర సేవలు పట్ల యుద్ధప్రాతిపదికన స్పందించాలని మంత్రి సంధ్యారాణి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు మరియు మండల అధికారులు పాల్గొన్నారు.

## నిరాధరికి నిత్యావసర సరుకులు అందజేత

**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** ఎవ్వరూలేని ఓ అభాగ్యురాలు అయిన నిరాధార మహిళకు స్థానిక యువభారత్ సంఘము (భీమిలి శాఖ) శనివారం నిత్యావసర సరుకులను అందజేసింది. స్థానిక జమ్ము చెరువు పార్కులో వాకర్స్ సభ్యుల సహకారంతో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న యువభారత్ ప్రతినిధి సంకురుభుక్త జోగారావు మాట్లాడుతూ భీమిలి కృష్ణాకోలనీ వాస్తవ్యులు కరుభుక్త జయమ్మ భర్తను కోల్పోయి ఇద్దరు ఆడపిల్లలుతో తన కాయకష్టంతో పోషిస్తున్నదని, పెద్ద అమ్మాయికి ఇటీవలే వివాహం కూడా జరిపించగా రెండవ అమ్మాయి కి ఆరోగ్యం బాగోలేక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నదని అన్నారు. ఈ తరుణంలో ఇంటి పెద్ద దిక్కు అయిన జయమ్మ కూడా మృతి చెందడం తో చిన్న కూతురు ఒక్కతే అనారోగ్యం కారణంగా ఒంటరిగా జీవిస్తున్నారు. విషయం తెలుసుకొన్న యువభారత్ సంఘమువాకర్స్ మానవతా దృక్పథంతో భీమిలి జమ్మి చెరువు పార్క్ వాకర్స్ సభ్యుల సహకారం నిరాధారి కరుభుక్త కనకకు నెలకు సరిపడా నిత్యావసర సరుకులను మరియు కొంత నగదును కూడా అందజేశారు. కార్యక్రమంలో వాకర్స్ సభ్యులు శేషాద్రి, గాడు సన్యాసి నాయుడు, హేమంత్ శేఖర్,



కాళ్ళ రమణ తదితరులు పాల్గొన్నారు.

## రాఖీ పండగ విశిష్టత



రాఖీ, రక్షా బంధన్ లేదా రాఖీ పౌర్ణమి అని పిలిచే ఈ పండుగను కొన్ని ప్రాంతాలలో శ్రావణ పౌర్ణమి లేదా జంధ్యాల పూర్ణిమ అని కూడా పిలుస్తారు.అన్నాచెల్లెళ్లు లేదా అక్కాతమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు సూచకంగా ఈ పండుగను జరుపుకుంటారు. అన్నకుగాని తమ్మునికిగాని ప్రేమ సూచకంగా సోదరి కట్టే రాఖీ అని పిలిచే ఒక పట్టీని కట్టడం ఈ పండుగ ప్రాధాన్య విశేషం. రాఖీ అనగా రక్షణ బంధం. ఇది అన్నా చెల్లెల్లు, అక్కా తమ్ముళ్ళు జరుపుకునే మహోత్తరమైన పండుగ. చెల్లి తన అన్నయ్య మహోన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ అన్నయ్యకు కట్టేదే ఈ రాఖీ.సాధారణంగా జంధ్యాన్ని ధరించేవారు ఈ రోజునే పాతది వదిలి కొత్త దానిని ధరిస్తారు.ఉపనయనం అయిన వారు జంధ్యాల పౌర్ణమి రోజు గాయత్రీ పూజచేసి కొత్త యజ్ఞపవీతాన్ని ధరించి పాతది తీసివేస్తారు.

**రక్షాబంధన్ ఎలా ప్రారంభమైందంటే**

పూర్వం దేవతలకు, రాక్షసుల కు మధ్య పుష్కరకాలం యుద్ధం సాగింది. యుద్ధంలో ఓడిపోయిన దేవతల రాజు దేవేంద్రుడు నిర్వీర్యుడై, తన పరివారమంతటినీ కూడగట్టుకొని అమరావతిలో తలదాచుకుంటాడు. భర్త నిస్సాహాయతను చూసిన ఇంద్రాణి తరుణోపాయం ఆలోచిస్తుంది. రాక్షస రాజు అమరావతిని దిగ్బంధనం చేస్తున్నాడని తెలుసుకొని భర్త దేవేంద్రుడికి సమరం చేయడానికి ఉత్సాహాన్ని కల్పిస్తుంది. సరిగ్గా ఆ రోజు శ్రావణ పౌర్ణమి కావడంతో పార్వతీ పరమేశ్వరుల ను, లక్ష్మీనారాయణులను పూజించి రక్షను దేవేంద్రుడి చేతికి కడుతుంది. అది గమనించిన దేవతలందరూ వారు పూజించిన రక్షలను తీసుకువచ్చి ఇంద్రుడికి కట్టి పంపుతారు. సమరంలో గెలిచిన ఇంద్రుడు తిరిగి త్రిలోక ఆధిపత్యాన్ని పొందుతాడు. శచీదేవి ప్రారంభించిన ఆ రక్షాబంధనం.. నేడు రాఖీ పండుగగా ఆచారమైందని పురాణాలు చెబుతున్నాయి.

**ద్రౌపది - శ్రీకృష్ణుని బంధం**

ఇతిహాసాల ప్రకారం చూస్తే ద్రౌపది, శ్రీకృష్ణుల అన్నాచెల్లెల అనుబంధం అత్యంత గొప్ప అనుబంధంగా కనిపిస్తుంది. శిశుపాలుడి ని శిక్షించే క్రమంలో సుదర్శన చక్రాన్ని ప్రయోగించిన కృష్ణుని చూపుడు వేలుకు రక్తం ధారగా కారుతుందట. అది గమనించిన ద్రౌపది తన పట్టుచీర కొంగు చింపి వేలికి కట్టు కట్టిందట. దానికి కృతజ్ఞతగా ఎల్లవేళలా అండగా ఉంటానని శ్రీకృష్ణుడు ద్రౌపదికి హామీ ఇస్తాడు. అందుకు ప్రతిగా దుశ్శాసనుడి దురాగతం నుండి ఆమెను కాపాడుతాడు.

**శ్రీ మహావిష్ణువు - బలిచక్రవర్తి**

శ్రీ మహావిష్ణువు బలి చక్రవర్తి కోరిక మేరకు అతనితోపాటు పాతాళంలో ఉండి పోతాడు. శ్రీమహాలక్ష్మి వెళ్లి బలిచక్రవర్తికి రక్షాబంధంకట్టి, తన భర్తను వైకుంఠానికి తీసుకొనిపోతుంది. అందుకే రక్షాబంధానికి ఇంత ప్రాధాన్యత ఏర్పడింది. (ప్రాచీన గాథ " యేన బద్ధో బలీ రాజా దానవేంద్రో మహాబలః తేన త్వా మభిబధ్నామి రక్షే మా చల మా చల" భావం- ఓ రక్షాబంధమా! మహాబలవంతుడూ, రాక్షసరాజు అయిన బలిచక్రవర్తిని బంధించినావు. కాబట్టే నేను నిన్ను ధరస్తున్నాను.)

**అలెగ్జాండర్ భార్య ...పురుషోత్తముడి కథ**

చరిత్రపుటల్లో అలెగ్జాండర్ భార్య 'రోక్సానా' తక్షశిల రాజు పురుషోత్తముడిని తన సోదరుడిగా భావించి రాఖీ కడుతుంది. జగజ్జేతగా మారాలనే తపనతో గ్రీకు యువరాజు అలెగ్జాండర్ క్రీస్తు పూర్వం 326లో భారత దేశంపై దండెత్తుతాడు. ఆ క్రమంలో బాక్ట్రియా (నేటి ఆఫ్ఘనిస్తాన్ )కు చెందిన యువరాణి రోక్సానాను వివాహం చేసుకుంటాడు. ఆమె వివాహసంబంధాన్ని ఉపయోగించుకుని మధ్య ఆసియా దేశాలను, ముఖ్యంగా జీలం, చినాబ్ నదుల మధ్య ఉన్న రాజ్యాలను జయించాలని అలెగ్జాండర్ ఆలోచన. అలెగ్జాండర్ యుద్ధం ప్రకటిస్తాడు. పురుషోత్తముడి శత్రు రాజు అంబి, అలెగ్జాండర్‌ను భారతదేశంపై దండెత్తాలని ఆహ్వానిస్తాడు. పురుషోత్తముడు యుద్ధానికి సిద్ధమవుతాడు.అయితే అలెగ్జాండర్ భార్య రోక్సానా పురుషోత్తముడిని తన అన్నలా భావించి రాఖీ కడుతుంది. తన భర్త అయిన అలెగ్జాండర్‌ను చంపవద్దని రోక్సానా పురుషోత్తముడిని కోరుతుంది. దీంతో పురుషోత్తముడు యుద్ధం గెలిచినా అలెగ్జాండర్‌ను చంపకుండా విడిచిపెడతాడు.

**హయగ్రీవావతారం**

శ్రీ మహావిష్ణువు విజయగాథా పరంపరలలో హయగ్రీవావతారంలో జరిగిన విజయం కూడా విశేషంగా చెబుతారు. పూర్వం ఓసారి హయగ్రీవుడు అనే ఓ రాక్షసుడు దేవిని గురించి తీవ్రంగా తపస్సు చేశాడు. ఆ తపస్సుకు మెచ్చిన దేవి వరం కోరుకొమ్మన్నప్పుడు తనకు మరణం లేకుండా చూడమన్నాడు. అయితే అది ఆమె సాధ్యపడదని చెప్పినప్పుడు హయగ్రీవం (గుర్రపు తల) ఉన్నవాడి చేతిలో మాత్రమే తనకు మరణం వచ్చేలా అనుగ్రహించమన్నాడు. ఆమె ఆ రాక్షసుడిని అనుగ్రహించి అంతర్థానమైంది. ఆ వరంతో ఆ రాక్షసుడు దేవతలను ముప్పతిప్పలు పెడుతుండేవాడు. విష్ణుమూర్తి ఆ రాక్షసుడిని యుద్ధంలో నిరంతరం ఎదిరిస్తున్నా ఫలితం లేకపోయింది. చివరకు శివుడు ఓ ఉపాయాన్ని పన్నాడు. శ్రీ మహావిష్ణువు ధనుస్సుకు బాణాన్ని సంధించి ఉంచి విపరీతమైన అలసట కలిగి అగ్రభాగాన వాలి నిద్రపోయాడు. ఆయనను నిద్రలేపటానికి దేవతలెవరికీ ధైర్యం చాలలేదు. అయితే ఆ దేవతలంతా ఓ ఆలోచనకు వచ్చి వమ్రి అనే ఓ కీటకాన్ని పంపి ధనుస్సుకున్న అల్లెతాడును కొరకమని చెప్పారు. అలా చేస్తే తాడు వదులై విల్లు కదలి విష్ణువుకు మెలకువ వస్తుందన్నది వారి ఆలోచన. అయితే ఆ పురుగు తాడును కొరకగానే దేవతలు ఊహించని విధంగా వింటికి ఉన్న బాణం విష్ణువు మెడకు తగిలి ఆ దెబ్బకు విష్ణువు తల ఎటో ఎగిరి వెళ్ళింది. దేవతలు అంతటా వెదికారు కానీ ఆ తల కనిపించలేదు. బ్రహ్మదేవుడు వెంటనే దేవిని గురించి తపస్సు చేశాడు. అప్పుడామె ప్రత్యక్షమై ఒక గుర్రపు తలను తెచ్చి విష్ణుమూర్తి శరీరానికి అతికించమని చెప్పింది. దేవతలు అలాగే చేశారు. ఆ హయగ్రీవం అతికిన విష్ణుమూర్తిలో మళ్ళీ జీవం వచ్చి లేచాడు. ఆ లేచిన రోజే శ్రావణ పూర్ణిమ. ఆ తర్వాత హయగ్రీవుడుగా మారిన విష్ణుమూర్తి రాక్షసుడిని సులభంగా జయించాడు. దేవీ శక్తి మహిమను, శ్రీ మహావిష్ణు తత్వాన్ని ఈ కథ తెలియచెప్తుంది. అందుకే శ్రావణ పూర్ణిమ నాడు హయగ్రీవ జయంతి కూడా జరపడం కనిపిస్తుంది.

**రాఖీ కట్టే విధానం**

రాఖీపౌర్ణమి రోజు మహిళలు వారి సోదరుల ఇంటికి వెళ్తారు.ముందుగా తమ సోదరుడికి కుంకుమ బొట్టు పెట్టాలి.అలాగే కొందరు గంధం పెట్టిన తర్వాత కుంకుమ కూడా పెట్టవచ్చు.కుంకుమ బొట్టు పెట్టిన తర్వాత తలపై అక్షింతలు వేయడం ఆనవాయితి.రాఖీ కట్టే ముందు యేన బద్ధో బలీ రాజా దానవేంద్రో మహాబలః తేన త్వామభి బధ్నామి రక్ష మాచల మాచల" అనే శ్లోకాన్ని చదివి రాఖీ కడతారు.రాఖీ కట్టిన తర్వాత తమ సోదరుడిని ఆశీర్వదీస్తూ అక్షింతలు వేయాలి.రాఖీ కట్టిన తర్వాత సోదరీ హారతి ఇస్తారు.అనంతరం ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుంటారు.

విశాఖ సమాచారమ్
ఆదివారం 18-08-2024

## ఇది యుద్ధ కాలం...మనం సేఫ్ కాదు...

విమానాశ్రయాల దగ్గరలో ...ముఖ్యంగా రన్ వే లకి అనుకుని...చేపల మార్కెట్లు...చికెన్ మటన్ హలాల్ మార్కెట్లు ఉన్నాయేమో చూడండి...

మనం సేఫ్ కాదు...

రైల్వే ట్రాకుల వెంబడి....చిన్న చిన్న ఇల్లు కట్టుకుని...లక్షలాది మంది...ఆ ప్రజలు నివశిస్తున్నారా...గమనించండి...

మనం సేఫ్ కాదు....

పెద్ద పెద్ద విద్యుత్ ప్రాజెక్టులు..డ్యామ్ లకి అనుకుని ఉన్న కాలనీల్లో ఇరవై శాతం మించి ఆ ఎడారి గుడారాలు ఉన్నాయా....

మనం సేఫ్ కాదు...

కీలక మైన పెద్ద జాతీయ రాష్ట్ర రహదారులు వెంబడి...మూడు నాలుగు వందల మంది ప్రార్థనలు చేసుకునే వెసులుబాటు ఉండి... రోడ్డు కొంచెం కుంచించుకుని కనబడుతోందా....

మనం సేఫ్ కాదు....

మన రక్షణ దళాల ఆర్టిలరీ డిపోలు....సైనిక సిబ్బంది నివాసాలకి అనుకుని...వందల సంఖ్యలో ఆ ఇళ్లు...ప్రార్థనా స్థలాలు ఉన్నాయా....

మనం సేఫ్ కాదు....

రాజధాని చుట్టూ... రాజధానులకి చేరుకునే రోడ్లు ఇరుకుగా ఉండి....దగ్గర గ్రామాల్లో వంద శాతం ఆ జనాభా ఉన్న ప్రాంతాలు ఉన్నాయా....

మనం సేఫ్ కాదు....

ఆయిల్ డిపోలు ఉన్న ప్రాంతాలు....గ్యాస్ పైపులైన్లు...పెట్రోలియం సరఫరా కేంద్రాలు...వీటిని రవాణా చేసే వాహనాలు...నియంత్రణ ఎవరి చేతుల్లో ఉంది గమనించండి....

మనం సేఫ్ కాదు....

మనది అతి పెద్ద దేశం...అందులోనూ సెక్యులర్ భూతం ఆవహించిన తెలివి తక్కువ ప్రజలున్న దేశం...

మనం సేఫ్ కాదు....

హిందువులకి మాత్రమే నీతులు చెప్పే...నీరుగార్చే రచయితలు..కవులు..కళాకారులు ...ఛానల్ పత్రికా నిర్వాహకులు...ఎక్కువ మంది ఉన్నారా....

మనం సేఫ్ కాదు....

నిత్యం మొబైల్ ఫోన్లు పట్టుకుని దాంట్లోనే ఉన్నా కూడా...ఎక్కడెక్కడ యుద్ధాలు జరుగుతున్నాయి తెలియని పిల్లలు ఉన్న ఇళ్లు ఎక్కువ ఉన్నాయా...

మనం సేఫ్ కాదు...

బంగ్లాదేశ్ ...శ్రీలంక ...మయన్మార్...పాకిస్తాన్ లు భారత్ లోనే ఉన్నాయి....మనకీ వాళ్ళకీ చాలా దూరం అనుకుంటున్నారా....

యుద్ధం భారత్ లోనే జరుగుతోంది....

మనం సేఫ్ గా ఉన్నామా...

గమనించండి....

రాబోయే రోజుల్లో... అతి చిన్న కారణానికి కూడా దేశ వ్యాప్త బందులు..హర్తాళ్ళు...నిర్వహించడానికి రాహు దళం సిద్ధం అవుతోంది...

మనం సేఫ్ కాదు...

రైళ్లు పట్టాలు తప్పించి ట్రయల్ చూసారు.... వందే భారత్ పై రాళ్ళు విసిరి కొట్టి చూసారు...ఢిల్లీని నిర్బంధించి చూసారు...ఎర్రకోట పై ఖలి జెండా ఎగరేసి హెచ్చరిక పంపారు...

త్రివిధ దళాధిపతి హెలికాప్టర్ కూలిపోయింది...మన ప్రధానిని సరిహద్దు ఫ్లై ఓవర్ పైన కదలనివ్వలేదు...ప్రక్క దేశపు ప్రధాని పారిపోయి ఇక్కడ తలదాచుకునే స్థితిని కల్పించారు...

మనం సేఫ్ కాదు...

చెయ్యాల్సిన రిహార్సల్స్ అయిపోయాయి...ఇంక ప్రత్యక్ష ప్రకటనే మిగిలి ఉంది...

నిజమే మోడీ నాయకుడిగా జాతీయ వాద ప్రభుత్వం ఉన్నది కాబట్టి సరిపోయింది....

లేకుంటే....ఒక్కసారి ఊహించండి...

అయినా మనం సేఫ్ కాదు....

ఇప్పటికీ... ధృవ్ రాఠీ...వాగేశ్వర్ ల మాటలకి చెల్లుబాటు ఎక్కువ...ఇక్కడి హిందువులు బంగ్లా హిందువులంత ధైర్యం....ఐక్యత ఉన్నవాళ్లు కాదు... అవేర్నెస్ ఉన్నవాళ్లు కాదు...

మనం సేఫ్ కాదు...

ఈ పోస్టు పంచి అభిప్రాయం అడగండి...ఇది ఏదో రెచ్చగొట్టేదిగా ఉంది...పంచేది కాదు అనిపించే జనం నీ చుట్టూ ఉన్నారా...

అందుకే మనం సేఫ్ కాదు...

కనీసం ఈ రాఖీ పండుగ...అక్క చెల్లెళ్ళ వరకే పరిమితం చెయ్యకుండా....నీవు నాకు రక్ష...నేను నీకు రక్ష..మనిద్దరం కలిసి ఈ దేశానికి ధర్మానికి రక్ష అనుకుంటూ రక్షా బంధన్ కట్టుకోండి...పై నాలుగు మాటలు చెప్పండి.

**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

(1) లాటు నెం./క్యాటగిరీ: ADVT-Int-129368-2-24-1 (అడ్వర్టైజింగ్- రైలు లోపల)
వివరణ: రైలు నెం. 12861/12862 విశాఖపట్నం-మహబూబ్‌నగర్-విశాఖపట్నం సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ కొరకు రైలు (ట్రెయిన్) లోపల వినైల్ స్టిక్కర్స్ ద్వారా నాన్-డిజిటల్ ప్రకటన ప్రదర్శించుట.

(2) లాటు నెం./క్యాటగిరీ: ADVT-Int-128700-2-24-1 (అడ్వర్టైజింగ్- రైలు లోపల)
వివరణ: రైలు లింకు నెం. 17488/17487 విశాఖపట్నం-తిరుపతి-విశాఖపట్నం తిరుమల ఎక్స్‌ప్రెస్ & 18517/18518 విశాఖపట్నం-కోర్బా-విశాఖపట్నం కోర్బా ఎక్స్‌ప్రెస్ కొరకు రైలు (ట్రెయిన్) లోపల వినైల్ స్టిక్కర్స్ ద్వారా నాన్-డిజిటల్ ప్రకటన ప్రదర్శించుట.

(3) లాటు నెం./క్యాటగిరీ: ADVT-Int-131881-2-24-1 (అడ్వర్టైజింగ్- రైలు లోపల)
వివరణ: రైలు లింకు నెం. 18567/18568 విశాఖపట్నం-కొల్లాం జంక్షన్-విశాఖపట్నం వీక్లీ ఎక్స్‌ప్రెస్ & 20815/20816 విశాఖపట్నం-టాటా-విశాఖపట్నం వీక్లీ ఎక్స్‌ప్రెస్ కొరకు రైలు (ట్రెయిన్) లోపల వినైల్ స్టిక్కర్స్ ద్వారా నాన్-డిజిటల్ ప్రకటన ప్రదర్శించుట.

(4) లాటు నెం./క్యాటగిరీ: ADVT-Int-131905-3-24-1 (అడ్వర్టైజింగ్- రైలు లోపల)
వివరణ: రైలు లింకు నెం. 20807/20808 విశాఖపట్నం-అమృత్‌సర్-విశాఖపట్నం సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ & 20811/20812 విశాఖపట్నం-హజూర్ సాహిబ్ నాందేడ్-విశాఖపట్నం వీక్లీ ఎక్స్‌ప్రెస్ కొరకు రైలు (ట్రెయిన్) లోపల వినైల్ స్టిక్కర్స్ ద్వారా నాన్-డిజిటల్ ప్రకటన ప్రదర్శించుట.

యూనిట్ రేటు: వార్షిక లైసెన్సింగ్ ఫీజు (అన్ని టెండర్లకు), ట్రిప్పులు/రోజులు: 1095 (అన్ని టెండర్లకు), కనీస పెంపుదల (%): 0.2% (అన్ని టెండర్లకు), లాటు స్టేటస్: డ్రాఫ్ట్ క్యాటలాగ్ నందు కొత్తది (అన్ని టెండర్లకు).

లాటు ప్రారంభ తేదీ & సమయం: (అన్ని టెండర్లు కొరకు) 28.08.2024న 1100 గంటలకు, లాటు ముగింపు తేదీ & సమయం: 28.08.2024న 1130 గంటలకు (వ.నెం. 1 కొరకు), 28.08.2024న 1140 గంటలకు (వ.నెం. 2 కొరకు), 28.08.2024న 1150 గంటలకు (వ.నెం. 3 కొరకు) మరియు 28.08.2024న 1200 గంటలకు (వ.నెం. 4 కొరకు).

పై ఇ-టెండర్లు యొక్క ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు పూర్తి వివరములు లభించు వెబ్‌సైట్ www.ireps.gov.in

సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, వాల్తేరు
PR-435/P/24-25

# రెడ్ బుక్ అంటే వైసీపీకి ఎందుకంత ఆందోళన



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): రెడ్ బుక్ చూసి వైసీపీ నేతలతో పాటు జగన్ వనికి పోతున్నారని లోకేష్ మమ్మల్ని భయపెడుతున్నారని వైసిపి ఆందోళన చూస్తుంటే గత ఐదు సంవత్సరాలలో వీరు చేసిన అరాచక విధ్వంసం అక్రమ కేసులు జ్ఞాపకం రాకపోవడం విడ్డూరంగా ఉందని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు వైసీపీ నాయకులపై ధ్వజమెత్తరు. వైసిపి నాయకులు గతంలో చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ నాయకులు పై కేసులు పెట్టినప్పుడు వైసిపి నాయకులు తప్పు చేయకపోతే న్యాయ విచారణ ఎదుర్కోవాలని సవాల్ విసిరిన విషయం మరిచిపోయి నేడు కక్ష సాధింపు చర్యలు చేస్తున్నారని వైసిపి నాయకులు చెప్పడం గురువింద గింజ సామెత గుర్తుకొస్తుందని వెంకటరావు అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తన నియోజకవర్గంలో పాటు రాష్ట్రవ్యాప్తంగా వస్తున్న ప్రజలు వినతులు స్వీకరించి పరిష్కార మార్గం చూపుతున్నారని, ఇది చూసి ఓర్వలేక వైసిపి నాయకులు, కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కావడం లేదని, ప్రజలను మోసం చేస్తున్నారని ప్రజలను పక్క త్రోవ పట్టించడానికి విశ్వ ప్రయత్నాలు చేసినప్పటికీ ప్రజలు వారి ఆరోపణను నమ్మడం లేదని, వైసిపి నాయకులు, మాజీ మంత్రులు అక్రమ భూదందాలు ప్రతి జిల్లాలో బయటపడుతున్నాయని, లక్షల ఎకరాలు పేదల భూములు దోచుకోవడానికి , రికార్డులు తారుమారు చేసి, పేదల భూములను దోచుకోవడం, ప్రజల నుండి వస్తున్న వినతుల్లో ఎక్కువ శాతం భూములు ఆక్రమణలకు వైసీపీ నాయకులు పాల్పడినట్టుగా ప్రజల నుండి ఫిర్యాదులు రావడం చూస్తుంటే, ఐదు సంవత్సరాలు అవినీతి పాలన భూదోపిడీలు అధికార దుర్వినియోగం స్పష్టంగా కనపడుతుందని, దీనిపై శాఖా పరంగా ఎక్కడికక్కడ విచారణకు ఆదేశించాలని పేదలకు న్యాయం చేస్తూ రక్షణ కల్పించాలని వెంకటరావు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.తెలుగుదేశం పార్టీ అనుబంధ సంస్థ నోబుల్ టీచర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కాంద్రేగుల సత్యనారాయణ మాట్లాడుతూ పేదల పెన్నిధి అయిన నందమూరి తారక రామారావు పేరుతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదల ఆకలిని తీర్చడానికి ఐదు రూపాయలకే స్వల్ప ధరతో టిఫిన్ భోజనం అందించే అన్నా క్యాంటీన్లు ఐదేళ్ల తర్వాత పునఃప్రారంభించడం ఆహ్వానించదగినదని, పేదలకు పట్టెడన్నం పెట్టడమే తన రాజకీయ ప్రధానమని చాటి చెప్పిన ఎన్టీఆర్ కు అందించే ఘనమైన నివాళులని అన్నా క్యాంటీన్లో ప్రారంభమని సత్యనారాయణ అన్నారు. తెలుగుదేశం పార్టీ శ్రేణులు, జనసేన,బిజెపి, అలాగే పార్టీ సానుభూతిపరులు మీ జన్మదిన వేడుకలు శుభకార్యాలు ఉన్నప్పుడు పేదవాళ్ళకి కొంత సహాయంగా అన్నా క్యాంటీన్లకు బూరి విరాళాలు సమర్పించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నామని వెంకటరావు సత్యనారాయణ అన్నారు. విలేకరుల సమావేశంలో టి ఎన్ టి యు సి నేత జగదీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వంద రోజుల విజన్ డాక్యుమెంట్ తయారు చేయాలి



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): జిల్లాలో వంద రోజుల విజన్ డాక్యుమెంట్ ను అన్ని శాఖలు తక్షణం తయారు చేయాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం విజన్ 2047 పై దృష్టి సారించిందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. కలెక్టర్ కార్యాలయంలో ప్రాథమిక రంగాల శాఖలతో జిల్లా కలెక్టర్ శుక్రవారం సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అట్టడుగు స్థాయి వ్యక్తి జీవితాన్ని మార్చేలా శాఖల విజన్ ఉండాలని ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. రానున్న రోజుల్లో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ తో అన్ని రంగాల్లో విప్లవాత్మక మార్పులు వస్తాయని, వాటిని కూడా పరిగణనలోకి తీసుకుని అవసరమగు చర్యలు చేపట్టాలని ఆయన పేర్కొన్నారు. సామాన్యుడికి ఫలాలు అందాలని, జిల్లా స్థాయి నుంచి కుటుంబ స్థాయి వరకు ఒక యూనిట్ గా ప్రణాళికలు రచించాలని ఆయన సూచించారు. అప్పుడే విజన్ డాక్యుమెంట్ కు సార్థకత చేకూరుతుందని అన్నారు. విజన్ 100 రోజుల డాక్యుమెంట్ రూపకల్పనకు అన్ని శాఖల అధికారులు అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. ప్రతి అంశానికి సంబంధించి విలువ ఆధారిత జోడించి కార్యాచరణ చేయాలని ఆయన అన్నారు. జిల్లాలో అందుబాటులో ఉన్న వనరులు, పరిస్థితులు, అభివృద్ధికి గల అవకాశాలను పేర్కొంటూ వంద రోజుల డాక్యుమెంట్ రూపకల్పన జరగాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఆరోగ్యం, సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి, సామాజిక పురోగతి, పర్యావరణ సుస్థిరత, స్థిరమైన అభివృద్ధి వివరాలను పొందుపరచాలని ఆయన ఆదేశించారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంచడానికి ఈ డాక్యుమెంట్ ఎంతో అవసరమని తెలిపారు. 2024 సంవత్సరం నుండి 2029 వ సంవత్సరం వరకు శాఖల వారి అభివృద్ధికి ప్రణాళికలు అవస్యమన్నారు. ప్రతి ఏడాది కనీసం 15 శాతం వృద్ధి రేటు సాధించాలని లక్ష్యంగా ఉండాలని ఆయన చెప్పారు. ప్రణాళికల రూపకల్పనలో ఆర్థిక, భౌతిక లక్ష్యాలు స్పష్టంగా పేర్కొనాలని ఆయన ఆదేశించారు. ఏ పథకం క్రింద ఏ మేరకు అమలు చేయగలమో పరిశీలించి, వాస్తవాలకు అనుగుణంగా కార్యాచరణ ప్రణాళిక తయారు కావాలని ఆయన సూచించారు. గ్రామ స్థాయి ప్రణాళికలు రూపొందించాలని వ్యవసాయ శాఖను ఆదేశించారు. ప్రాథమిక రంగాలు, తయారీ రంగాలు, సేవా రంగాలు వారీగా స్పష్టమైన అవగాహన ఉండాలని ఆయన సూచించారు. జిల్లా తలసరి ఆదాయం, స్థూల ఆదాయం గణనీయంగా వృద్ధి సాధించుటకు డాక్యుమెంట్ ఉపయోగపడాలని ఆయన అన్నారు. ఉత్తమ విజన్ డాక్యుమెంట్ తయారు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ నెల 26వ తేదీ నాటికి ముసాయిదా నివేదిక సమర్పించాలని ఆయన ఆదేశించారు. జిల్లా ప్రణాళిక అధికారి పి. వీర రాజు మాట్లాడుతూ విలువ ఆధారిత ఉండే విధంగా ప్రతి అంశానికి రూపకల్పన జరగాలన్నారు. సామర్థ్యాలు గుర్తించాలని ఆయన సూచించారు. ప్రభుత్వం సూచించిన సమయానుగుణంగా ప్రణాళికలు ఉండాలని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జి కేశవ నాయుడు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వై సత్యం నాయుడు, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజనీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, జిల్లా విద్యా శాఖ అధికారి జి పగడాలమ్మ, జిల్లా పశుసంవర్ధక అధికారి ఎస్ మన్మథ రావు,జిల్లా వ్యవసాయ అధికారి కె. రాబర్ట్ పాల్, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి యు సాయి కుమార్, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం.డి.నాయక్, జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి ఎం రుక్మాంగదయ్య, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారిత అధికారి ఎం.డి.గయాజుద్దీన్, జిల్లా బిసి సంక్షేమ సాధికారిత అధికారి ఎస్.కృష్ణ, జిల్లా పౌర సరఫరాల అధికారి ఆర్ శివ ప్రసాద్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు డా టి జగన్మోహన రావు, డా ఎం వినోద్, డా పి ఎల్ రఘు కుమార్, జిల్లా పరిశ్రమల అధికారి ఎం.వి.కరుణాకర్, ఎపిఐఐసి డిప్యూటీ జోనల్ మేనేజర్ బి హరిబాబు, జిల్లా మత్స్య శాఖ అధికారి వి. తిరుపతయ్య, ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారి ఎం జేమ్స్, జంఝావతి కార్యనిర్వహక ఇంజనీర్ జగదీష్, ఇన్ ఛార్జ్ జిల్లా ఉద్యాన శాఖ అధికారి రాధ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సర్వతోముఖ అభివృద్ధి కూటమి ధ్యేయం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సంక్షేమానికి, అభివృద్ధికి, సమ ప్రాధాన్యతను ఇస్తూ, ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా పారదర్శక పాలనతో ముందుకు వెళుతుందని, అదే సమయంలో ఓటమి చెందిన వైసిపి విచ్చన్న మార్గంగా, విధ్వంస మార్గంగా, ప్రభుత్వం ఇమేజ్ ని దెబ్బతీస్తూ, పెట్టుబడులు రాకుండా అడ్డంకులు సృష్టిస్తున్నారని మాజీ శాసనమండలి సభ్యులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు వైసీపీ పార్టీపై జగన్ రెడ్డి పై విరుచుకుపడ్డారు. జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని అరాచక పాలన ఆర్థిక విధ్వంసాన్ని, అవినీతి పాలన అంతం అందించాలని ఓటర్లు కసితో వైసీపీని ఓడించినప్పటికీ జగన్ రెడ్డిలో మార్పు రాలేదని, తనకు 40 శాతం ఓట్లు వచ్చాయని అహంకారంతో ఉన్నారని, వాస్తవానికి సంక్షేమ లబ్ధిదారులను బెదిరించడం వల్ల, వైసిపి రాకపోతే ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ఆగిపోతాయని భయంతో ఓట్లు వేశారని, ఓటమిపై వైసిపి ఈనాటికి సమీక్ష చేసుకోకపోవడం, జగన్ రెడ్డిలో ఉన్న పెత్తందార వ్యవస్థ బయటపడిందని, నాగ జగదీష్ అన్నారు. రాష్ట్రంలో నాడు నేడు వైసిపి వల్ల నష్టపోతున్నదని, రాష్ట్రంలో ఎనిమిది హత్యలు జరిగాయని దాన్లో ఆరు మంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలని ఇద్దరు వైసిపి సానుభూతిపరులని ఒకడు రౌడీ షీటర్, ఇటువంటి వారిని జగన్ రెడ్డి వెనకేసుకొస్తున్నారని నాగ జగదీష్ మండిపడ్డారు. నాడు పదవులు అడ్డం పెట్టుకొని తెలుగుదేశం పార్టీ నాయకులు పైన కార్యకర్తల పైన అమానుషంగా అక్రమ కేసులు బనాయించి జైలుకు తరలించి మానసికంగా వారి కుటుంబాలను శోభకు గురిచేసి, నేడు కేసులు విచారణకు రావడంతో బెంబేలెత్తిపోయి రాష్ట్రం విడిచి, దేశం వదిలి పోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారని, ఎట్టి పరిస్థితుల్లో తెలుగుదేశం పార్టీ మంగళగిరి కేంద్ర కార్యాలయం పై దాడి చేసిన వారికి శిక్షించ తీరాలని రాష్ట్ర డిజిపి కి, నాగ జగదీష్ విజ్ఞప్తి చేశారు.

# సిట్రియోన్ బసాల్ట్ ప్రారంభం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సిట్రియోన్ ఇండియా బసాల్ట్ యొక్క లాంచ్‌ని భారత దేశంలో మొదటి ముఖ్య విభాగ ఎస్ యు వి కూప్ ని చక్కగా మర్జ చేసి ఎస్ యు వి కి మెరుగైన మరియు చక్కని రిఫైన్మెంట్ ని కూప్‌కి అందిస్తుంది అని గర్వంగా ప్రకటించింది. సిట్రియోన్ బసాల్ట్ చెక్కని డ్రైవింగ్ అనుభవాన్ని అందిస్తుంది మరియు దాని బోల్డ్ నుంచి విభజించబడినది, అది మంచి స్టాన్స్ ని, ఎక్కడా చూడని విలాసవంతమైన మరియు ఏరో డైనమిక్ సిల్హౌట్‌ని అందిస్తుంది. సిట్రియోన్ యొక్క నిబద్ధత ని పరిగణిస్తూ ఆధునీకరణ మరియు సౌకర్యానికి ఒక ఉదాహరణగా నిలుస్తుంది మరియు అది 100 సంవత్సరాల వారసత్వాన్ని హాల్ మార్క్‌గా కలిగి ఉందిబసాల్ట్ కొత్త తరం ఆటోమోటివ్ అనుభవాన్ని అందిస్తుంది మరియు అది మెరుగైన ఫీచర్స్ మీద ఎక్కువ దృష్టి పెడుతూ చక్కని డ్రైవింగ్ అనుభవాన్ని అందిస్తుంది.

బసాల్ట్ యొక్క డెలివరీలు సెప్టెంబర్,2024 మొదటి వారం నుంచి మొదలవుతాయి మరియు దేశంలో ఉన్న 85 లా మైసన్ సిట్రియోన్ ఫైటిగల షోరూంస్‌లో అందుబాటులో ఉంటాయి.

కొత్త సిట్రియోన్ బసాల్ట్ యొక్క లాంచ్ ని ప్రకటిస్తూ, "సిట్రియోన్ బసాల్ట్ యొక్క లాంచ్ మనకి గర్వ కారణం ఎందుకంటే అది మన నిబద్ధత ని వాహనాలకు డెలివర్ చేస్తుంది మరియు అది ఆధునీకరణ మరియు యాక్సిసబిలిటీ ని జోడిస్తుంది. బసాల్ట్ విభిన్నమైన ఎస్ యు వి కూప్ డిజైన్ తో పాటు ఆధునిక టెక్నాలజీ మరియు ఎక్కడా లేని సౌకర్యాన్ని అందిస్తుంది మరియు ఎదుగుదతున్న భారత వినియోగదారుల అభిరుచులకు తగ్గట్టు నేరుగా సమాధానాలను ఇస్తుంది.

# కంప్యూటరీకరణ పూర్తిచేయాలి



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కంప్యూటరీకరణ పనులు వెంటనే పూర్తిచేయాలని జిల్లా కలెక్టరు ఎ. శ్యామ్ ప్రసాద్ తెలిపారు. శనివారం కలెక్టరు చాంబరులో సహకారశాఖ అధికారులు, డిసిసిబి బ్యాంకు మేనేజర్లతో నిర్వహించిన సమావేశంలో వ్యవసాయ సహకార సంఘాల సభ్యుల వివరాలు కంప్యూటరీకరణ పనులను సమీక్షించారు.

సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కంప్యూటరీకరణ పనులు సహకార రంగంలో విప్లవాత్మకమార్పులు తీసుకువస్తాయని తెలిపారు. నూరుశాతం కంప్యూటరీకరణ పనులు మూడురోజులలో పూర్తికావాలన్నారు. డేటా సేకరణలో తహశీల్దార్లు, మండల అభివృద్ధి అధికారులు సహకారం తీసుకోవాలని, సచివాలయ సిబ్బంది సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టరు ఎ. శ్యామ్ ప్రసాద్ తెలిపారు. కంప్యూటరీకరణ చేయడం వలన సహకార బ్యాంకుల సేవలు సభ్యులకు పూర్తి స్థాయిలో అందుబాటులోనికి వస్తాయని, సహకార బ్యాంకుల అభివృద్ధికి తోడ్పడతాయన్నారు. బ్యాంకులలో రుణం తీసుకున్నవారి వివరాలే కాకుండా సహకార సంఘాలలో సభ్యతం కలిగిన సభ్యులందరి వివరాలను కంప్యూటరీ కరించాలన్నారు. కంప్యూటరీకరణ ప్రక్రియ పర్యవేక్షణ భాధ్యతలను మండల ప్రత్యేక అధికారులకు అప్పగించాలని జిల్లా నోడల్ అధికారి మరియు సంయుక్త కలెక్టరు ఎస్.ఎస్.శోభికను ఆదేశించారు.

ఆత్మనిర్భర్ భారత్ అభియాన్ కు అనుగుణంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను స్వావలంబన చేయడానికి భారత ప్రభుత్వం కంప్యూటరీకరణ ప్రక్రియను చేపట్టిందని, కేంద్ర ప్రాయోజిత ప్రాజెక్టుకు సదరు డేటాను జాతీయస్థాయిలో అనుసంధానం జరుగుతుందని తద్వారా పిఎసిఎస్ కార్యకలాపాల సామర్థ్యాన్ని పెంచడం. రుణాలను వేగంగా పంపిణీచేయడం, లావాదేవీల ఖర్చులను తగ్గించడం, చెల్లింపులలో అసమతుల్యతను తగ్గించడం జరుగుతుందన్నారు. సంఘాల కార్యకలాపాలలో పారదర్శకత పెరుగుతుందని, రైతులలో పిఎసిఎస్ పనితీరులో విశ్వసనీయత పెరుగుతుందన్నారు. కామన్ అకౌంటింగ్ సిస్టమ్ (సిఎఎస్) మరియు మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (ఎంఐఎస్) అమలు ద్వారా పిఎసిఎస్ లలో ఆన్లైన్ సేవలు అందుబాటులోనికి వస్తాయని, రుణాలు పొందడానికి మరియు రుణాలు రీ షెడ్యూలు పనులలో రైతులు వేగవంతమైన సేవలు పొందగలుగుతారని జిల్లా కలెక్టరు తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా కోపరేటివ్ అదికారి పి.శ్రీరామ్మూర్తి, డిసిసిబి బ్యాంకు మేనేజర్లు హాజరయ్యారు.

## సీతాఫలంతో ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలున్నాయో!



సీతా ఫలంలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. అలాగే విటమిన్లు ఎ, బి, కె, ప్రొటీన్లు, కాల్షియం, ఫాస్ఫరస్, మెగ్నీషియం, పొటాషియం, ఐరన్ వంటి మినరల్స్ కూడా పుష్కలంగా ఉంటాయి. ఉదయాన్నే బ్రేక్ ఫాస్ట్ లో లేదా బ్రేక్ ఫాస్ట్ చేశాక చాలామందికి పండ్లు తినే అలవాటుంటుంది. వాటితో పాటు సీతాఫలాన్ని కూడా తింటే శరీరానికి రోజంతా కావలసిన శక్తి లభిస్తుంది. వీటిలో ఉండే విటమిన్ ఎ కంటిచూపును సీతా ఫలంలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. అలాగే విటమిన్లు ఎ, బి, కె, ప్రొటీన్లు, కాల్షియం, ఫాస్ఫరస్, మెగ్నీషియం, పొటాషియం, ఐరన్ వంటి మినరల్స్ కూడా పుష్కలంగా ఉంటాయి. ఉదయాన్నే బ్రేక్ ఫాస్ట్ లో లేదా బ్రేక్ ఫాస్ట్ చేశాక చాలామందికి పండ్లు తినే అలవాటుంటుంది. వాటితో పాటు సీతాఫలాన్ని కూడా తింటే శరీరానికి రోజంతా కావలసిన శక్తి లభిస్తుంది. వీటిలో ఉండే విటమిన్ ఎ కంటి చూపును మెరుగు పరుస్తుంది. చర్మం, జుట్టును ఆరోగ్యంగా ఉంచుతుంది.

అలాగే మెగ్నీషియం, సోడియం, పొటాషియం గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. సీతాఫలాల్లో ఉండే ఇతర పోషకాలు చెడు కొవ్వును కరిగించి మంచి కొవ్వును పెంచుతాయి. వీటిలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ఐరన్ లోపం ఉన్నవారు సీతా ఫలాన్ని తినడం ఆరోగ్యానికి చాలా మంచిది. హిమోగ్లోబిన్‌ను పెంచుతుంది. అలాగే అనేమియా సమస్య ఉన్నవారు కూడా సీతా ఫలం తినాలి.

సీతాఫలంలో ఉండే విటమిన్ బి6 కడుపు ఉబ్బరం, అజీర్తి, అల్సర్లు వంటి సమస్యల్ని తగ్గిస్తుంది. మెగ్నీషియం ఆర్థరైటిస్, రుమాటిజం లక్షణాలను నియంత్రిస్తుంది. క్యాల్షియం ఎముకల ఆరోగ్యాన్ని బలంగా ఉంచుతుంది. 100 గ్రాముల సీతాఫలాల్లో 94 క్యాలరీలు ఉంటాయి. బరువు పెరగాలనుకునే వారు సీతా ఫలాలను ఈ సీజన్‌లో రెగ్యులర్‌గా తినడం మంచిది.

# ఆవు పాలు తాగడం ఇష్టం లేదా? అయితే అదే పోషకాలుతో బాదం పాలు తాగండి?



చాలా మంది ఏం తిన్నా కడుపునొప్పి, కడుపులో చికాకు వస్తోందని.. ఈ మధ్యకాలంలో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తోందని వైద్యులు చెబుతున్నారు. ఇది ఇలా ఉంటే, ప్రేగుల ఆరోగ్యంపై ఎక్కువ శ్రద్ధ వహించండి. పేగు సమస్యలు పెరగని ఆహారాలు తీసుకోవాలి.

ఈ సమస్యను అధిగమించాలంటే ఆవు పాలకు బదులు బాదం పాలను ఉపయోగించవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. సున్నితమైన ప్రేగులు ఉన్నవారికి ఆవు పాలు కంటే బాదం పాలు ఎందుకు మంచిదో ఇక్కడ ఉంది.

**ఆవు పాలకు ప్రత్యామ్నాయం బాదం పాలు:** మనం ఉదయం కాఫీ నుండి సాయంత్రం టీ వరకు పాలు ఉపయోగిస్తాము. ముఖ్యంగా పాలు కాల్షియం యొక్క అద్భుతమైన మూలం. కాబట్టి పిల్లల నుంచి వృద్ధుల వరకు ఆవు పాలు తాగని వారు ఉండరు. కానీ పేగు సమస్యలు ఉన్నవారు, పాల ఉత్పత్తులతో అలర్జీ ఉన్నవారు, వేగన్ డైట్ పాటించే వారు బాదం పాలు తాగవచ్చు. ఎందుకంటే పొత్తికడుపు సమస్యలు ఉన్నవారికి బాదం పాలు బెస్ట్ అంటున్నారు నిపుణులు. ఆవు పాల కంటే ఇది ఎందుకు మంచిది అనే కారణాలను క్రింద చూడండి.

**1. ఆవు లేదా గేదె పాలు ఉండవు:** బాదం పాలు జంతు ఉత్పత్తి కాదు, శాకాహారి ఆహారాన్ని ఎంచుకున్న వ్యక్తులకు మరియు లాక్టోస్ సమస్యలు లేదా పాలకు అలెర్జీలు ఉన్నవారికి ఇది ఆదర్శవంతమైన ఎంపిక. అల్మండ్ మిల్క్, డైరీ-ఫ్రీ మరియు లాక్టోస్-ఫ్రీ, ఇది లాక్టోస్ అసహనం ఉన్నవారికి సాధారణ పాలకు సరైన ప్రత్యామ్నాయం.

అదనంగా, బాదం పాలలో ఫైబర్ అధికంగా ఉంటుంది, ఇది ఆరోగ్యకరమైన జీర్ణక్రియకు సహాయపడుతుంది. ఇది మీ జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది మరియు మలబద్ధకం మరియు ఇతర ప్రేగు సంబంధిత రుగ్మతల వంటి సమస్యల నుండి ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది.

**2. పాలు ఇష్టపడని వారికి ఉత్తమ ఎంపిక:** "చాలా మందికి పాల చక్కెర (లాక్టోస్) తో అధిక సమస్య ఉంది మరియు పాల పదార్థాలను సరిగ్గా జీర్ణం చేయడంలో సమస్యలు ఉంటాయి. అప్పుడు ఈ జీర్ణం కాని లాక్టోస్ ప్రేగుల గుండా వెళుతుంది, అక్కడ ప్రత్యక్ష బ్యాక్టీరియా పులియబెట్టడం. ఇది మరింత గ్యాస్, ఉబ్బరం, అతిసారం మరియు ఇతర సమస్యలకు దారితీస్తుంది. సంబంధిత రుగ్మతలు కాబట్టి ఈ సమస్య ఉన్నవారు బాదం పాలను ఉపయోగించవచ్చు.

**3. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది:** మీరు డయాబెటిక్ పేషెంట్ అయితే, చక్కెర లేని పాలు తాగడం కష్టం. కానీ బాదం పాలలో కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉంటాయి, ఇవి శరీరానికి మంచి గ్లూకోజ్ కంటెంట్‌ను శక్తిగా మార్చడంలో సహాయపడతాయి, ఇది మరింత శక్తిగా మారుతుంది. రెగ్యులర్ డైరీ మిల్క్‌కు బదులుగా బాదం మిల్క్‌ను ఎంచుకోవడం కూడా మంచి గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడుతుంది.

**4. వాపును తగ్గిస్తుంది:** బాదం పాలలో విటమిన్ ఇ వంటి యాంటీ ఇన్ఫ్లమేటరీ పదార్థాలు ఉన్నాయి, ఇది మీ గుండెల్లో మంటను తగ్గించడంలో సహాయపడుతుంది. అధ్యయనాల ప్రకారం, విటమిన్ ఇ కడుపు యొక్క లైనింగ్‌ను దెబ్బతీసే వ్యాధుల నుండి రక్షిస్తుంది. ఇది కండరాల సడలింపుకు సహాయపడుతుంది మరియు జీర్ణవ్యవస్థలో మంటను తగ్గిస్తుంది. ఫలితంగా, ఇది కడుపులో తిమ్మిరి మరియు నొప్పిని తగ్గిస్తుంది.

**5. అపానవాయువును తగ్గిస్తుంది:** బాదం పాలలో కాల్షియం, మెగ్నీషియం, ఫాస్ఫరస్ మరియు పొటాషియం పుష్కలంగా ఉండటం వల్ల శరీరంలో నీరు నిలుపుదల తగ్గుతుంది, ఇది కడుపు ఉబ్బరాన్ని తగ్గిస్తుంది.

**6. గుండెల్లో మంట మరియు యాసిడ్ రిఫ్లక్స్ నుండి ఉపశమనాన్ని అందిస్తుంది:** బాదం పాలలో మెగ్నీషియం మరియు కాల్షియం కారణంగా ఆల్కలీన్ లక్షణాలు ఉన్నాయి, ఇది కడుపు యొక్క ఆమ్లతను సమతుల్యం చేయడానికి మరియు తగ్గించడానికి సహాయపడుతుంది. ఫలితం గా, ఇది యాసిడ్ రిఫ్లక్స్‌ను నిర్వహిస్తుంది మరియు గుండెల్లో మంటను తగ్గించడం లో సహాయపడుతుంది.

**7. డీహైడ్రేషన్‌ను నివారిస్తుంది :** బాదం పాలలో సోడియం, పొటాషియం, భాస్వరం మరియు మెగ్నీషియం వంటి ఎలక్ట్రోలైట్లు ఉంటాయి, ఇవి కణాల ద్రవ సమతుల్యతను నియంత్రించడంలో మరియు డీహైడ్రేషన్‌తో పోరాడటానికి సహాయపడతాయి.

**8. ఎముకల ఆరోగ్యానికి కూడా మంచిది :** మీ ఎముకల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి కాల్షియం ముఖ్యం. అయితే, మీకు లాక్టోస్ అలెర్జీ ఉన్నట్లయితే, మీరు ఆవు పాలకు ప్రత్యామ్నాయంగా బాదం పాలను తాగవచ్చు, ఇందులో 30% కాల్షియం ఉంటుంది. అదనంగా, బాదం పాలు తాగడం వల్ల ఆర్థరైటిస్ మరియు బోలు ఎముకల వ్యాధి ప్రమాదాన్ని తగ్గిస్తుంది. మీరు వివిధ రకాల స్మూతీలు మరియు టీలను తయారు చేయడానికి బాదం పాలను కూడా ఉపయోగించవచ్చు.

# డైలీ ఐ లైనర్ ఉపయోగిస్తున్నారా?



సాధారణంగా స్త్రీలకు అందంపై మక్కువ ఎక్కువ. ఆ అందం కోసం ఎన్నో ప్రయత్నాలు చేస్తుంటారు. అందరిలో వారే సెంట్రాఫ్ ఎట్రాక్షన్‌గా ఉండాలనుకుంటారు. బ్యూటీ పార్లలో వేలకు వేలు ఖర్చు చేస్తూ ఉంటారు. స్త్రీల అందంలో కళ్లు కూడా ఒకటి. ఆ కళ్లను మరింత అందంగా మార్చేందుకు కళ్లకు కాటుక, ఐ లైనర్లను ఎక్కువగా ఉపయోగిస్తూ ఉంటారు.

ఐ లైనర్స్ వల్ల కళ్లకు సమస్యలు వస్తాయని నిపుణులు చెబుతున్నారు. చాలా మందికి ఐ లైనర్స్ ని ఎలా వాడాలో తెలీదు.. అలాగే ఎలా రిమూవ్ చేయాలో కూడా తెలీదు. ఇష్టానుసారంగా వాడుతూ ఉంటారు. దీంతో కళ్లు మసక బారినట్లు ఉండటం, కళ్ల కింద మండటం, కళ్లల్లో మంట వంటి ప్రమాదాలు వస్తాయి. మరి ఎలాంటి ఐ లైనర్స్ వాడాలి? ఎలా వాడితే సేఫ్టీనో ఇప్పుడు తెలుసుకుందాం.

ఐ లైనర్స్‌ని అయితే వాడుతూ ఉంటారు కానీ దాన్ని ఎలా శుభ్రం చేయాలో తెలియక నానా తిప్పలు పడుతూ ఉంటారు. కొందరు కాటన్‌తో తీస్తారు. మరికొందరు నూనె రాసి, సబ్బుతో కడుగుతారు. ఐ లైనర్లను వాడటమే కాదు దాన్ని ఎలా రిమూవ్ చేయాలో కూడా నిపుణుల నుంచి తెలుసుకోవడం ఉత్తమం. లేకుంటే కళ్లు పోయే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

చాలా మంది లిక్విడ్ ఐ లైనర్స్‌ని ఉపయోగిస్తారు. ఇది ఎంత మాత్రం సేఫ్టీ కాదని చర్మ నిపుణులు చెబుతున్నారు. ఎవరైతే ఐ లైనర్లను వాడతారో వారు పడుకునే ముందు ఖచ్చితంగా ఐ లైనర్‌ని తొలగించి శుభ్రంగా కళ్లను కడుక్కొని పడుకోవాలి. రాత్రి పూట ఐ లైనర్‌ను రిమూవ్ చేయకుండా ఉంచడం వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ వస్తాయో సోషల్ మీడియాలో పలు వీడియోలు కూడా వైరల్‌గా మారాయి. ఐ లైనర్లు వాటర్ లైన్ ప్రాంతంలో అప్లై చేయడం వల్ల అక్కడ ఉండే గ్రంథులు సరిగా నూనెలను ఉత్పత్తి చేయలేవు. అవి సరిగా పని చేయని కారణంగా కళ్లకు సంబంధించి అనేక సమస్యలు వస్తాయని నిపుణులు సూచిస్తున్నారు. కాబట్టి వీలైనంత వరకు లిక్విడ్ ఐ లైనర్లను వాడకపోవడమే బెటర్. ఒకవేళ వాడినా నీటిగా క్లీన్ చేసుకుంటే మంచిది.

# టీ తాగుతూ తినకూడని ఆహారాలు



టీ తాగే విషయంలో కొన్ని రకాల నియమాలు పాటించాల్సి ఉంది. టీ అధికంగా తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది కాదు. అధిక మొత్తంలో టీ తాగడం వల్ల నిద్రలేమి, డీహైడ్రేషన్, దంత సమస్యలు ఎదురవుతాయి. ఇదే కాదు, టీ తాగే సమయంలో కొన్ని రకాల ఆహారాలను అసలు తీసుకోకూడదు. వాటిని టీ తాగే సమయంలో తింటే ఆరోగ్య సమస్యల బారిన పడాల్సి ఉంటుందని ప్రముఖ పోషకాహార నిపుణురాలు దిశా సేథీ సూచిస్తున్నారు. మనలో చాలా మందికి టీ అంటే ఎంతో ఇష్టం ఉంటుంది. వీరిలో కొందరికి రోజు మొత్తంలో కనీసం 5 సార్లు అయినా టీ తాగకుండా తాగినట్లు అనిపించదు. అయితే టీ తాగే విషయంలో కొన్ని రకాల నియమాలు పాటించాల్సి ఉంది. టీ అధికంగా తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది కాదు. అధిక మొత్తంలో టీ తాగడం వల్ల నిద్రలేమి, డీహైడ్రేషన్, దంత సమస్యలు ఎదురవుతాయి. ఇదే కాదు, టీ తాగే సమయంలో కొన్ని రకాల ఆహారాలను అసలు తీసుకోకూడదు. వాటిని టీ తాగే సమయం లో తింటే ఆరోగ్య సమస్యల బారిన పడాల్సి ఉంటుందని ప్రముఖ పోషకాహార నిపుణురాలు దిశా సేథీ సూచిస్తున్నారు.

**నట్స్:** టీ తాగే సమయంలో జీడిపప్పు, బాదం, శనగలు వంటి గింజలను తీసుకోవడం మంచిది కాదు. టీలో ఉండే టానిన్ల కారణంగా విత్తనాల్లో ఉండే ఐరన్ శోషణను శరీరం నిరోధిస్తుంది. ఇలా ఐరన్ శోషణ జరగకపోతే శరీరంలో రక్తహీనత ఏర్పడుతుంది.

**ఆకు కూరలు:** బచ్చలికూర, మెంతి కూరతో చేసిన పకోడీలు టీతో కలిపి తాగడానికి రుచిగా అనిపించవచ్చు. కానీ అవి ఆరోగ్యానికి హాని చేస్తాయని సేథీ అంటున్నారు. నట్స్ మాదిరిగానే ఆకుకూరల్లో కూడా టానిన్లు ఉంటాయి, అవి శరీరం ఐరన్ శోషణను నిరోధించేలా చేస్తాయి. ఫలితంగా రక్తహీనత కలుగుతుంది.

**పసుపు:** భారతీయ వంట గదుల్లో పసుపు ప్రధానమైన పదార్థం. అయితే పసుపుతో చేసిన ఆహారాలను టీతో పాటు తాగ కూడదు. ఇలా చేస్తే జీర్ణ వ్యవస్థపై చెడు ప్రభావం పడుతుంది.

# జిమ్‌కి వెళ్లకుండా, ఎక్సర్‌సైజెస్ చేయకుండా అధిక బరువు తగ్గడం ఎలా?




అధిక బరువు పెరగకుండా ఉండాలంటే కచ్చితంగా జిమ్‌కే వెళ్లాల్సిన పని లేదు. పొట్ట రాకుండా ఉండాలంటే కచ్చితంగా కఠినమైన వ్యాయమాలు చేసి ప్రాణాలపైకి తెచ్చుకోవాల్సిన అవసరం అంతకంటే లేదు. హెల్తీ లైఫ్ స్టైల్‌తో, హెల్తీ ఫుడ్ తీసుకుంటూ కూడా అధిక బరువు పెరగకుండా నివారించవచ్చు.

మీరు తినే ఆహారాన్ని పూర్తిగా నమిలి మింగండి. ఎవరో వెంట పడ్డట్టుగా హడావుడిగా పరుగెడుతున్నట్టు వేగంగా తినకుండా కొంత నెమ్మదిగానే తినండి. ఎందుకంటే మీరు ఆహారం తీసుకుంటున్నారనే సంకేతాలు మీ మెదడుకి చేరుకున్నప్పుడే మీ జీర్ణ ప్రక్రియ కూడా సరిగ్గా జరిగి పొట్ట రాకుండా చేస్తుందని సైన్స్ చెబుతోంది.

తిన్నప్పుడే ఒకేసారి కడుపునిండా కుమ్మేయకుండా.. స్మాల్ స్మాల్ పోర్షన్స్‌లో తినండి. అలా తినడం వల్ల మీకు స్థూలకాయం రాకుండా ఉంటుంది.

ప్రొటీన్ అధికంగా ఉండే ఫుడ్స్ ఆహారంగా తీసుకోండి. ప్రొటీన్ ఫుడ్స్ తినడం వల్ల మీకు త్వరగా ఆకలి కాకుండా పొట్ట నిండుగా అనిపిస్తుంటుంది. ఒకరకంగా ఇది మీరు ఓవర్ ఈటింగ్ బారిన పడకుండా కాపాడుతుంది. అందుకే అధిక బరువు కూడా పెరిగే అవకాశాలు ఉండవు.

హోటల్ ఫుడ్ కాకుండా ఇంట్లో తయారు చేసుకున్న ఆహారం తినడానికే అధిక ప్రాధాన్యత ఇవ్వండి. హోటల్ ఫుడ్స్ లో ఎక్కువగా జంక్ ఫుడ్స్ ఉంటాయి. అవి మీ ఆరోగ్యానికి హాని చేసి అధిక బరువు పెరిగేలా చేస్తాయి. ఇంట్లో వండుకునే ఆహారంలో పోషక విలువలు ఉంటాయి. బయట తినే ఆహారంలో పోషకాలు ఉండకపోగా ఆరోగ్యానికి హాని చేసేవే ఎక్కువగా ఉంటాయి.

ఫైబర్ అధికంగా ఉండే ఆహారం తీసుకోండి. ఫైబర్ అధికంగా ఉండే ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. స్థూలకాయం రాకుండా నివారిస్తుంది.

నీరు ఎక్కువగా తాగే అలవాటు చేసుకోండి. ఒక మనిషి రోజుకు కనీసం 3 లీటర్ల నీరు తాగాలి.

కేలరీలు లెక్కించుకునే అలవాటు చేసుకుంటే మీరు ఏం తింటున్నారో, ఎలాంటి ఫుడ్ తింటున్నారో, ఎంత తింటున్నారో అనే స్వీయ విచక్షణ ఉంటుంది. అప్పుడు ఆటోమేటిగ్గా అధిక బరువు పెరగకుండా మీకు మీరే అలారం లేదా అలర్ట్ ఇచ్చుకున్న వాళ్లు అవుతారు. అంతేకాదు.. జంక్ ఫుడ్ తినకుండా మీపై మీకు ఒక స్వీయ క్రమశిక్షణ కూడా ఏర్పడుతుంది.

రోజూ మిడ్నైట్ వరకు బింగ్ వాచింగ్ లేదా టైమ్ పాస్ చేయకుండా నిద్ర విషయంలో ఒక సమయపాలన పాటించండి. త్వరగా పడుకోవడం, త్వరగా నిద్ర లేవడం అనేది ఒక మంచి అలవాటు. రోజూ 8 గంటల నిద్ర ఉంటే సరిపోతుంది.

ఒత్తిడిని జయించండి. లేదంటే ఒత్తిడి ఎలాంటిదైనా అది మీకు తెలియకుండానే ఎక్కువ తినేలా చేస్తుంది. మానసిక ఒత్తిడి, శారీరక ఒత్తిడి, పని ఒత్తిడి.. ఇలాంటి సమస్యలన్నీ మిమ్మల్ని అధికబరువు పాలయ్యేలా చేసే వాటిలో ఒకటిగా ఉన్నాయి. అందుకే ఒత్తిడి ఎలాంటిదైనా అందులోంచి బయటికొచ్చేందుకు ప్రయత్నించండి.

షుగర్ అధికంగా ఉంటే బేవరేజెస్ తాగడం మానేయండి. ఎందుకంటే సాఫ్ట్ డ్రింక్స్‌లో అధిక మోతాదులో ఉండే కేలరీలు మిమ్మల్ని అధిక బరువు పెరిగేలా చేస్తుంది.

# ఆరోగ్యానికి సంజీవని నల్ల జీలకర్ర



మనం రోజూ తినే ఆహారపదార్థాల్లో ఏదోరకంగా జీలకర్రను వాడుతాం. తాలింపుల్లో, మసాలా పొడుల్లో జీలకర్రను వేస్తుంటాం. కానీ.. నల్ల జీలకర్రను ఆహారంగా తీసుకోం. జీలకర్ర వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల కంటే.. నల్ల జీలకర్ర వల్ల కలిగే ప్రయోజనాలు మరింత రెట్టింపుగా ఉంటాయి. నల్ల జీలకర్ర శాస్త్రీయ నామం నిజెల్లా సటీవ. వీటిని కలోంజీ విత్తనాలు అని కూడా పిలుస్తారు. హోటల్స్, రెస్టారెంట్లలో తందూరీ రోటీ, పాస్తా వంటి వంటకాల్లో గార్నిష్ కోసం వాడుతుంటారు. నల్ల జీలకర్రను వాడటం వల్ల కలిగే ఉపయోగాలేంటో ఈ రోజు తెలుసుకుందాం.

**కొలెస్ట్రాల్ అరగదు:** నల్లజీలకర్ర తింటే మలబద్ధకం సమస్య తగ్గుతుంది. కొలెస్ట్రాల్ పెరగకుండా నియంత్రిస్తూ.. ఊబకాయం, ఉబ్బసం వంటి సమస్యలను అదుపు చేస్తుంది.

**తలనొప్పి మాయం:** నల్ల జీలకర్రతో తయారు చేసిన నూనెను నుదిటిపై రాస్తే తలనొప్పి తగ్గి.. ప్రశాంతమైన నిద్ర అందుతుంది.

**పళ్ల సమస్యలు ఉండవు:** నల్లజీలకర్ర నూనె పంటి సమస్యలను కూడా తగ్గుతుంది. పంటినొప్పి, చిగుళ్ల సమస్యలను ఈ నూనెలో ఉండే థైమోక్విన్ అనే కెమికల్ నివారించి, చిగుళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది.

**మతిమరుపు మాయం:** వృద్ధాప్యంలో వచ్చే మతి మరుపుకి నల్ల జీలకర్ర సరైన ఔషధం. పరగడుపునే ఒక అర టీ స్పూన్ నల్ల జీలకర్రను తింటే.. జ్ఞాపకశక్తి పెరుగుతుంది.

**జుట్టు పెరుగుతుంది:** నల్లజీలకర్రను తలకు, చర్మానికి రాస్తే.. అందులో ఉన్న ప్రొటీన్స్, ఫ్యాటీ యాసిడ్స్ రక్త ప్రసరణకు తోడ్పడుతుంది. కొబ్బరి నూనెలో, నల్ల జీలకర్ర నూనెను కలిపి రాస్తే.. జుట్టు పెరిగి దృఢంగా తయారవుతుంది. చుండ్రుకూడా తగ్గుతుంది.

**మెటబాలిజంను మెరుగు:** నల్ల జీలకర్ర లివర్ మెటబాలిజంను మెరుగు పరుస్తుంది. కిడ్నీల్లో రాళ్లు ఏర్పడకుండా రక్షణనిస్తుంది. అలాగే రక్తంలో షుగర్ లెవల్స్ ను కంట్రోల్ చేస్తుంది.

**ఆస్తమా తగ్గుతుంది:** నల్లజీలకర్ర నూనె, తేనె.. గోరువెచ్చని నీటిలో కలిపి తీసుకుంటే ఆస్తమా తగ్గుతుంది. జలుబు, దగ్గు వంటి సమస్యలు తగ్గుతాయి.

**క్యాన్సర్ కు దూరం:** నల్ల జీలకర్రలో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి కాబట్టి.. ఇవి బ్రెస్ట్ క్యాన్సర్, సెర్వికల్ క్యాన్సర్, లంగ్ క్యాన్సర్, పాంక్రియాటిక్ క్యాన్సర్లను నివారిస్తాయి.

**మొటిమలు పోతాయి:** ఒక కప్పు నిమ్మరసంలో అర టీ స్పూన్ నల్ల జీలకర్ర నూనెను కలిపి రోజుకు రెండుసార్లు ముఖానికి రాస్తే.. మొటిమలు తగ్గుతాయి.

## ఘనంగా ఏపీయూడబ్ల్యూజే 67వ వార్షికోత్సవం

### పాఠశాలలో మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఏపీయూడబ్ల్యూజే 67వ వార్షికోత్సవ వేడుకలు సందర్భంగా మండలంలోని గోపాలపురం గ్రామంలోని ఎంపీయుపి పాఠశాలలో జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ శనివారం మొక్కలు నాటారు.

ఏపీడబ్ల్యూజే అనుబంధ సంస్థ అనకాపల్లి ప్రెస్ క్లబ్ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మానవాళికి స్వచ్ఛమైన గాలి అందించడానికి మొక్కలు ఎంతో అవసరమని వాటి పరిరక్షణ మన బాధ్యతని అన్నారు. ఏపీయూడబ్ల్యూజే 67వ వార్షికోత్సవ సందర్భంగా మీడియా సోదరులకు శుభాకాంక్షలు అందజేశారు.

అనంతరం పాఠశాలలో ఏపీడబ్ల్యూజే అనకాపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కొమ్మోజు సత్యవేణి, ఉపాధ్యాయులు, పోలమర శెట్టి విజయ్ కుమార్, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్దాల రాంబాబు, జిల్లా సహాయ కార్యదర్శి యల్లపు వెంకట రమణాజీ , ప్రెస్ క్లబ్ కార్యదర్శి చాగంటి అవతారం ( అవ్వ) సభ్యులు బొద్దపు కిరణ్ కుమార్, కొణతాల గంగాధర్, దుల్ల కృష్ణ, నారపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జలగెడ్డ స్మశానవాటిక కబ్జాదారులపై చర్యలు తీసుకోండి..!



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** భీమిలి జోన్ 3వ వార్డులో గల జలగెడ్డ స్మశానవాటిక స్థలాన్ని కొంతమంది వ్యక్తులు కబ్జాచేసి తమను ఇబ్బందులకు గురిచేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎగువపేట గ్రామాభివృద్ధి సేవా సంఘము సభ్యులు( మత్స్యకారులు) భీమిలి జోనల్ కమీషనర్ కనకమహాలక్ష్మికిశనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ సముద్ర తీరాన్ని ఆనుకొని మత్స్యకారుల స్మశానవాటికలు ఉంటాయని అన్నారు. కొన్ని వందల సంవత్సరాల క్రితం నుండి ఇక్కడ జలగెడ్డ స్మశాన వాటిక ఉన్నదని వారు అన్నారు.. అలాంటి స్మశానవాటికలను కొంతమంది వ్యక్తులు కబ్జాలు చేస్తున్నారని అన్నారు.. రోడ్డు ప్రక్కన హొటల్ నిర్మించి వ్యాపారం చేసుకొనే సదరు వ్యక్తి హొటల్ వెనుక ఉండే స్మశానవాటికను కూడా హొటల్లో భాగంగా ఉపయోగిస్తున్నారని వారు ఆరోపించారు . తీరంలో ఉండే ఏ స్మశానవాటికకు కూడా ప్రహరీ గోడలు ఉండవని తెలియజేసారు. హొటల్ నిర్వాహకులకు జీవిఎంసీ అధికారులు వత్తాసు పలికేవిధంగా ఇచట పార్థివదేహాలను ఖననం చేయకూడదని నోటీసుబోర్డులు పెట్టడం మరీ విడ్డురంగా ఉందని, . సి ఆర్ జెడ్ జోన్ లో అదీకూడా నో డెవలప్మెంట్ జోన్లో హొటల్ ఏర్పాటు అయ్యిందని వారు ఆరోపించారు. కావున అక్రమకట్టడాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకొని, మత్స్యకారులకు తగిన న్యాయం చేయడం తో పాటు హై కోర్టు ఉత్తర్వులు వచ్చేంతవరకు స్మశానవాటికలు జీవిఎంసీ అధికారులు ఏర్పాటు చేసిన నోటీసుబోర్డులను తొలగించవలసినదిగా వారు జోనల్ కమిషనర్ ను కోరారు. కార్యక్రమంలో గ్రామాభివృద్ధి సేవాసంఘం అధ్యక్షులు గంటా నూకరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లిపిల్లి నర్సింగరావు, కోశాదకారి బర్రి కొండబాబు, మైలపల్లి షణ్ముఖరావు, వాసుపల్లి కొండబాబు , కారి చిన్న సభ్యులు పి. నర్సింగరావు, ఎమ్. ధనరాజు, ఎమ్ కొండ, వి. అప్పన్న, ఎస్. శ్రీను మరియు ఇతర సంఘ సభ్యులు, యువత తదితరులు పాల్గొన్నారు.

## జలగెడ్డ స్మశానవాటిక కబ్జాదారులపై చర్యలు తీసుకోండి

**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** భీమిలి జోన్ 3వ వార్డులో గల జలగెడ్డ స్మశానవాటిక స్థలాన్ని కొంతమంది వ్యక్తులు కబ్జాచేసి తమను ఇబ్బందులకు గురిచేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎగువపేట గ్రామాభివృద్ధి సేవా సంఘము సభ్యులు( మత్స్యకారులు) భీమిలి జోనల్ కమీషనర్ కనకమహాలక్ష్మికి శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ సముద్ర తీరాన్ని ఆనుకొని మత్స్యకారుల స్మశానవాటికలు ఉంటాయని అన్నారు. కొన్ని వందల సంవత్సరాల క్రితం నుండి ఇక్కడ జలగెడ్డ స్మశాన వాటిక ఉన్నదని వారు అన్నారు.. అలాంటి స్మశానవాటికలను కొంతమంది వ్యక్తులు కబ్జాలు చేస్తున్నారని అన్నారు.. రోడ్డు ప్రక్కన హొటల్ నిర్మించి వ్యాపారం చేసుకొనే సదరు వ్యక్తి హొటల్ వెనుక ఉండే స్మశానవాటికను కూడా హొటల్లో భాగంగా ఉపయోగిస్తున్నారని వారు ఆరోపించారు . తీరంలో ఉండే ఏ స్మశానవాటికకు కూడా ప్రహరీ గోడలు ఉండవని తెలియజేసారు. హొటల్ నిర్వాహకులకు జీవిఎంసీ అధికారులు వత్తాసు పలికేవిధంగా ఇచట పార్థివదేహాలను ఖననం చేయకూడదని నోటీసుబోర్డులు పెట్టడం మరీ విడ్డురంగా ఉందని, . సి ఆర్ జెడ్ జోన్ లో అదీకూడా నో డెవలప్మెంట్ జోన్లో హొటల్ ఏర్పాటు అయ్యిందని వారు ఆరోపించారు. కావున అక్రమకట్టడాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకొని, మత్స్యకారులకు తగిన న్యాయం చేయడం తో పాటు హై కోర్టు ఉత్తర్వులు వచ్చేంతవరకు స్మశానవాటికలు జీవిఎంసీ అధికారులు ఏర్పాటు చేసిన నోటీసుబోర్డులను తొలగించవలసి నదిగా వారు జోనల్ కమిషనర్ ను కోరారు. కార్యక్రమంలో గ్రామాభివృద్ధి సేవాసంఘం అధ్యక్షులు గంటా నూకరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లిపిల్లి నర్సింగరావు, కోశాదకారి బర్రి కొండబాబు, మైలపల్లి షణ్ముఖరావు, వాసుపల్లి కొండబాబు , కారి చిన్న సభ్యులు పి. నర్సింగరావు, ఎమ్. ధనరాజు, ఎమ్ కొండ, వి. అప్పన్న, ఎస్. శ్రీను మరియు ఇతర సంఘ సభ్యులు, యువత తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సిద్ధరామయ్యకు భారీ షాక్ !

## విచారణకు ఆదేశించిన గవర్నర్

కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు భారీ షాక్ తగిలింది. మైసూరు నగరాభివృద్ధి సంస్థ (ముడా) స్థలాల కేటాయింపుల కుంభకోణంలో సిద్ధరామయ్యను విచారించేందుకు రాష్ట్ర గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్ ఆదేశాలు జారీ చేశారు. ప్రదీప్ కుమార్, అబ్రహాం, స్నేహమయి కృష్ణ అనే ముగ్గురు యాక్టివిస్టులు దాఖలు చేసిన పిటిషన్ల నేపథ్యంలో సీఎంను ప్రాసిక్యూట్ చేయాలని గవర్నర్ ఆదేశించారు.

గవర్నర్ ఆదేశాల మేరకు... ముఖ్యమంత్రి సిద్ధరామయ్యపై అవినీతి నిరోధక చట్టం 1988, భారతీయ నాగరిక సురక్ష సంహిత 2023 కింద ఆయనపై వచ్చిన అవినీతి ఆరోపణలపై విచారణకు ఆదేశిస్తున్నట్టు గవర్నర్ సెక్రటేరియట్ లేఖను విడుదల చేసింది. గవర్నర్ ఆదేశాలకు సంబంధించిన లేఖ తమకు అందిందని ముఖ్యమంత్రి కార్యాలయం కూడా వెల్లడించింది. మరోవైపు గతంలో ఇదే అంశంపై సిద్ధరామయ్య మాట్లాడుతూ... రాజకీయ కక్షసాధింపుల్లో భాగంగానే తనపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. గవర్నర్ ఆదేశాలపై సిద్ధరామయ్య కేబినెట్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రాసిక్యూషన్ నోటీసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసింది. రాజ్యాంగబద్ధమైన కార్యాలయాన్ని దుర్వినియోగం చేస్తున్నారని మండిపడింది. సిద్ధరామయ్యపై గవర్నర్ విచారణకు ఆదేశించడం ప్రస్తుతం కర్ణాటకలో దుమారం రేపుతోంది.

## సిపికి పోలీసు కుటుంబ సభ్యుల ఘన స్వాగతం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగర పోలీసు కమీషనర్ డా॥ శంఖబ్రత బాగ్చి, ఐ.పి.ఎస్., అల్లిపురం పోలీసు క్వార్టర్స్‌ను సందర్శించి, సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యుల సంక్షేమం నిమిత్తం గత నెల సిపి పర్యటనలో పోలీసు కుటుంబ సభ్యులు కోరిన వసతుల వినతులను ఏర్పాటు చేసి ప్రారంభించారు.

సిపి గత నెల అల్లిపురం పోలీసు క్వార్టర్స్‌నకు విచ్చేసినప్పుడు పోలీసు కుటుంబ సభ్యులు క్వార్టర్స్ మెయింటేనెన్స్ నిమిత్తం పీసీ లేదా హెూం గార్డ్సు ప్రత్యేకముగా మంజూరు చేయమనడం, త్రిశూల్ బ్లాక్ పైన లీకేజి సమస్యను పరిష్కరించమని, పరిసర ప్రాంత పొదలు తొలగించమని, ఓవర్ హెడ్ ట్యాంకులను శుభ్రపరచమని, లైటింగ్ తక్కువగా ఉందని, పెంచమని,క్వార్టర్స్ వెనుక వైపు చీకటిగా ఉందనీ అక్కడ తగినంత లైటింగ్ ఏర్పాటు చేయమని, సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయమని, డక్ట్ ఏరియా లను మూసి ఉంచేలా 05 బ్లాక్ లకు 10 ఐరన్ ఫ్రేమ్ కలిగిన అక్రిలిక్ షెడ్స్ వేయమని కోరగా సిపిగారు పై అన్నిటినీ నిర్ణీత సమయంలో ఏర్పాటు చేసి శనివారం ప్రారంభించడం జరిగినది.

ఈ సందర్భముగా సిపికి పూల తోరణాలతో ఆహ్వానం పలికిన పోలీసు కుటుంబ సభ్యులు తమ సమస్యలను విని సత్వర సమయంలో అన్ని వసతులను సమకూర్చిన సిపి గారికి తమ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

ప్రారంభ అనంతరం సిపి గారు ఇతర సమస్యలపై ఆరా తీయగా క్వార్టర్స్ కు సెక్యూరిటీ గా హెూం గార్డ్ ను ఇవ్వమని, పోలీసు గృహ సముదాయం నందు స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయమని, సీనియర్లకు, వృద్ధులు ఉండే కుటుంబాలకు, దీర్ఘ కాలం అనారోగ్యం ఉన్న కుటుంబ సభ్యులకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తూ వారికి దిగువ మరియు మొదటి అంతస్తు నందు క్వార్టర్స్ మంజూరు చేయాలనీ, కుటుంబ సభ్యులకు కూడా మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయమని కోరగా సిపి గారు సానుకూలంగా స్పందించి ఈ వినతులు కూడా మంజూరు చేశారు.

సీపీ పోలీసు కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ వారికి సమస్యలు ఏమైనా ఉంటే తెలుపమని అడిగారు, కుటుంబ పరముగా, ఉద్యోగం పరముగా, ఇతర ఏ సమస్యలు ఉన్నా తాము ఇచ్చిన 7995095799 నెంబరుకు తెలియపరచమని మరోమారు తెలిపారు.

## బాక్సింగ్ పతక విజేతకు "ఫాబ్" సహాయం



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** జాతీయ బాక్సింగ్ పోటీలలోకాంశ్య పతకం సాధించి అంతర్జాతీయ పోటీలకు ( నేపాల్ లో) ఎంపికయినఓ విద్యార్థినికి "ఫాబ్ " ఆర్థిక సహాయం చేసింది. స్థానిక ఫ్రెండ్స్ అసోసియేషన్ అఫ్ భీమిలి(ఫాబ్) కార్యాలయం లో శనివారం జరిగిన కార్యక్రమం లో భీమిలి మండలం చిప్పాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 8 వ తరగతి విద్యను అభ్యసిస్తున్న ఎనిమిదవ తరగతి ఆదిలక్ష్మి (జాతీయ బాక్సింగ్ పోటీల కాంశ్య పతక విజేత) కు ఫాబ్ ప్రతినిధులు ప్రోత్సాహకం గా 5 వేల రూపాయిల నగదు ను అందజేశారు. ఈ సందర్భం గా ఫాబ్ ప్రతినిధులు మాట్లాడుతూ కొసన ఆదిలక్ష్మి చిన్నతనంలోనేతన తండ్రి దివంగతులు అయ్యారని, తల్లి అదే గ్రామంలో చిన్న టి దుకాణం నిర్వహిస్తూ , కుటుంబాన్ని పోషిస్తూ పిల్లను చదివిస్తున్నదని అన్నారు.. అయితే బాక్సింగ్ మీద ఆమెకు గల ఆసక్తిని గమనించిన కోచ్ వాసుపల్లి ఆదినారాయణ ప్రోత్సహించి, వివిధ పోటీలలో పాల్గొనడానికి తర్ఫీదు ఇచ్చారు. గత సంవత్సరం జరిగిన జిల్లా స్థాయి బాక్సింగ్ పోటీలలో రజత పతకంతో మొదలై, తర్వాత జరిగిన రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి పోటీల్లో కూడా కాంశ్య పతకం సాధించింది. అదే స్ఫూర్తి తో సెప్టెంబర్ నాలుగవ తారీఖు నుంచి నేపాల్ లో జరగనున్న అంతర్జాతీయబాక్సింగ్ పోటీల్లో ఆదిలక్ష్మి పాల్గొనను న్నదని అన్నారు.విషయం తెలుసుకొని తాము ఆమెకు చిరు ప్రోత్సాహం అందజేశామనిఅన్నారు.గ్రామీణ ప్రాంతం నుంచి బాక్సింగ్ క్రీడాకారిణిగా ఎదుగుతున్న ఆదిలక్ష్మి భవిష్యత్తులో మరిన్ని పతకాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాళ్ళ సన్నీ ,ముసునూరి సూర్య శ్రీనివాస్, మారోజు గోపి, రమణరావు కట్టమూరి, రమణారావు కోచ్ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు విజ్ఞాన వికాసానికి వేదికలు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** గ్రంథాలయాలు కేవలం పుస్తకాలను భద్రపరిచే భాండాగారాలు కావని, అవి విజ్ఞాన వికాసానికి వేదికలని సెంచూరియన్ యూనివర్సిటీ ఛాన్సలర్ జీ.ఎస్.ఎన్.రాజు అభివర్ణించారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని అల్లిపురం, వెంకటేశ్వరమెట్ట ప్రాంతంలో శ్రీ వెంకట గౌరీ శంకర గ్రంథాలయంను పునః ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జీ.ఎస్.ఎన్.రాజు హాజరై రిబ్బన్ కట్ చేశారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాలు, పుస్తక పఠనం ద్వారా లభించే విజ్ఞానం ఎన్నటికీ మరిచిపోలేనిదన్నారు. ప్రతీ ఒక్కరూ విధిగా కొంత సమయాన్ని గ్రంథాలయంలో గడపాలని సూచించారు. గ్రంథాలయాలు బంగారు భవిష్యత్‌కు బాటలు వేస్తాయని, విద్యార్థులు పుస్తక పఠనంపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. మరికొన్ని సమాజానికి ఉపయోగపడే పుస్తకాలను అందుబాటులో పెట్టాలని గ్రంథాలయం కమిటీకు సూచించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ 33వ వార్డు కార్పొరేటర్ బి.వసంతలక్ష్మి పాల్గొని గ్రంథాలయాల ప్రాముఖ్యతను వివరించారు. గ్రంథాలయం అధ్యక్షులు పోలమరశెట్టి శ్యామ్, కార్యదర్శి పోలమరశెట్టి శ్రీను,



కోశాధికారి నర్సింగరావు, జనసేన నాయకులు గోపీకృష్ణ, జనసేన పార్టీ 33వ వార్డు అధ్యక్షులు ఆకుల రాజు, కమిటీ సభ్యులు శరగడం భాస్కర్, మోహన్, బాబాజీ, సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

## మనుష్యుల రోగాలకు కారణం అయ్యే విరుద్ధ ఆహారపదార్థాలు

ఈ సకలసృష్టిలో ప్రతిప్రాణి జీవించుటకు ముఖ్యమయినది ఆహారం. ఒక్కో ప్రాణి తన దేహాన్ని మరియు స్థితిని బట్టి ఆహారం తీసుకుంటుంది. ఈ సకల ప్రాణుల్లో మనుష్యజాతి ప్రధానం అయినది. మనిషికి రోగాలు ఎక్కడి నుంచో ప్రత్యేకంగా రావు. సరైన అవగాహన లేకుండా మనం తీసుకునే విరుద్ధ ఆహారపదార్థాలు మనకి రోగాన్ని కలుగచేస్తాయి. అటువంటి విరుద్ధ ఆహారపదార్థాలను కొన్నింటిని మీకు తెలియచేస్తాను.

**విరుద్ధ ఆహారపదార్థాలు -**

నీరు ఎక్కువుగా ఉండు పల్లపు ప్రాంతాలలో ఉండు జంతువుల లేక పక్షి మాంసాలు తినరాదు.

తేనె, బెల్లం, పాలు, నువ్వులు, ముల్లంగి, తామర గడ్డలు, మొలకెత్తిన ధాన్యము వీటిలో ఏ ఒక్కదాన్ని మరొకదానితో కలిపి భుజించరాదు.

ఆవనూనెతో పావురం మాంసం వేయించుకొని తినరాదు.

కోడి మాంసంతో పెరుగు కలిపి తినరాదు. చేపలు వేయించగా మిగిలిన నూనెతో పిప్పిళ్లు వేయించరాదు.

చేపలు తిని పాలు, పాలపదార్థాలు ఏవి కూడా తీసుకోరాదు.

పుల్లగా ఉండు పదార్థాలతో పాలు చేరిన విషమగును. కావున పులుపుతో చేసిన పదార్థాలు తినిన తరువాత పాల సంబంధమైన ఉత్పత్తులు అసలు సేవించరాదు. ముఖ్యంగా పుల్లని రుచి కలిగిన మామిడి, రేగు, నేరేడు, వెలగ, చింత, దానిమ్మ, కొబ్బరి వంటి వస్తువుల తీసుకున్నపుడు పాలు వాడరాదు.

ఉలవలు, అరిగెలు, కొర్రలు, మినుములు, పెసలు పాలతో తీసుకోరాదు.

ముల్లంగి భుజించునప్పుడు పాలు వాడరాదు.

మినపప్పు, బెల్లం, పాలు , పెరుగు , నెయ్యి, ఏ ఒక్కదానితోను నిమ్మపండు భుజించరాదు .

మద్యం, తేనె, పెరుగు ఈ మూడింటిని వేడిగా ఉండు వస్తువులచే తినరాదు.

ఉప్పు కలిపిన పాలు కాని, అన్నం కాని భుజించరాదు.

ఆకుకూరలు తిను సమయంలో వెన్న తినరాదు.

పాత బియ్యం, కొత్తబియ్యం కలిపి ఒకేసారి వండి తినరాదు.

పక్వముకాని వస్తువుని, పక్వము అయిన వస్తువుని కలిపి భుజించరాదు.

తేనె, నెయ్యి, జంతువుల కొవ్వు, నువ్వులనూనె, ఆవనూనె, ఆముదం వీటిలో ఏ రెండింటిని కాని, ఏ మూడింటిని కాని సమానంగా కలిపి వాడినచో విషమగును.

ప్రస్తుతం డాల్డాను నెయ్యితో కలిపి అమ్ముతున్నారు. దీనిని వాడినచో ఆరోగ్యపరంగా చాలా సమస్యలు వచ్చును.

నువ్వుపిండి, బచ్చలికూర కలిపి భుజించినచో అతిసారవ్యాధి కలుగును.

ముల్లంగి ఆకు, ఉల్లిగడ్డలు, మునగాకు, తెల్ల తులసి, అడవి తులసి, నల్ల తులసి మున్నగు ఆకు కూరలు తినిన వెంటనే పాలు తాగిన కుష్టువ్యాది కలుగును.

తుప్పు పట్టిన గరిటెలు, పాత్రల యందు వండిన భోజనం మరియు విషలక్షణాలు కలిగిన వంటచెరుకు చేత వండబడిన ఆహార పదార్థాలు ఆరోగ్యాన్ని నాశనం చేయును.

రాగిపాత్రలో చేపల కూర వండి తినిన మరణం తప్పదు.

బియ్యం వండినప్పుడు పూర్తిగా ఉడకకుండా, అధికంగా చిట్లినట్లు ఉండటం మరియు మాడిపోయిన అన్నం వీటిని ఎట్టిపరిస్థితుల్లో తీసుకోరాదు.

అరటిపండు మరియు మజ్జిగ కలిపి తీసుకోరాదు.

పైన చెప్పిన విధంగా విరుద్ధ ఆరపదార్థాలను భుజించినచో శరీరం దారుణమగు రోగాలపాలు అగును. విస్ఫోటకం అనగా శరీరంపై పొక్కులు లేచే రోగం, గుల్మం, కడుపులో పుండు, క్షయ, రక్తపిత్తం, వాతరోగం, మూత్రాశయంలో రాయి, కుష్టు, భగన్దరం, గ్రహణి వంటి రోగాలు కలుగును.

## స్వాతంత్ర్య సమరయోధుడు వీర సవర్కర్

ఒక కొబ్బరికాయ పీచుతీయాలంటే కత్తికోసం వెదుకుతాం!

అదే గోళ్ళతో తీయమంటే! వామ్మో! ఎంత కష్టం!

అట్లాంటిది ప్రతి రోజూ రెండు బస్తాల కొబ్బరికాయలు చేత్తో పీచుతీసి, గానుగలో వేసి ఎద్దుకు బదులుగా తాను గానుగాడి నూనెతీసి, ఒంటరిగా చీకటికొట్లో 25 సంవత్సరాలు మగ్గిమగ్గి, బొగ్గుతో గోడలమీద కవితలువ్రాసి, వ్రాసినదానిని కంఠస్తం చేసి తదనంతర జీవితంలో పుస్తకంగా అచ్చువేయడం మానవమాత్రుడికి సాధ్యమవుతుందా!

దానికి ఎంత ఓర్పు! కావాలి!

ఎంత మానసిక దృఢత్వం కావాలి!

అసలు అలాంటి మనిషి పుట్టాడా..?

లేకేం ఉన్నాడు !

అలాంటి మనిషొకడు మన స్వాతంత్ర్య సమరయోధుడని ఎంతమందికి తెలుసు..?

మన పాఠ్యపుస్తకాలు అసలు ఆయన గురించి చెప్పాయా!

అండమాన్ సెల్యులర్ జైలులో గాలి, వెలుతురు దూరని గదిలో 25 సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష ఏకబిగిన అనుభవించి జీవితంలోని యవ్వనాన్ని దేశంకోసం ధారపోసిన మహనీయుడు.

"స్వాతంత్ర్య వీరసావర్కర్"

ఒకరిద్దరివల్లనే మనకు స్వాతంత్ర్యం రాలేదు !

అది ఎంతోమంది త్యాగధనులు జీవితాన్ని తృణప్రాయంగా భావించి స్వాతంత్ర్య కదనరంగంలో కొదమసింగాల్లా దూకటం వలన వచ్చింది !

వారిలో సావర్కర్ అగ్రగణ్యులు!

వీరసావర్కర్ ఎంతోమంది వీరులలో స్ఫూర్తి రగిలించేవారు. ఆయన చుట్టూ లండన్ లో ఎంతో మంది దేశభక్తులు గుమికూడేవారు! వారికి గురుస్థానం ఈయనదే!

వారు భాయిపరమానంద్, వీరేంద్రనాధ్ చటోపాధ్యాయ, వి.వి.స్.అయ్యర్, సర్దార్ సింగ్ రాణా, మేడమ్ కామా!, బాపట్, ఎమ్.పి.టి. ఆచార్య, మదన్ లాల్ దింగ్రా.

ఇలా ఎంతోమందికి ఉపదేశగురువు ఆయన!

మన దురదృష్టం ఏమిటో కానీ ఇంతమంది, ఇంకా ఎంతోమంది అకళంక దేశభక్తుల త్యాగ ఫలం మన స్వాతంత్ర్యం అని మన పిల్లలకు తెలియకపోవడం!

వీరుల చరిత్ర మనం పిల్లలకు చెప్పక ఎవరో ఒకరిద్దరి వల్ల స్వాతంత్ర్యం వచ్చింది అనే అబద్ధాలు విరివిగా ప్రచారం చెయ్యడం! వాటినే పిల్లలు నమ్మడం!

వీర సావర్కార్ ను చదవండి చదివించండి !!!

సావర్కర్ అంటే మొక్కవోని ఉక్కు సంకల్పం!

సావర్కర్ అంటే స్ఫూర్తి!

సావర్కర్ అంటే రగిలే నిప్పుకణం!

సావర్కర్ అంటే సాహసం!

సావర్కర్ అంటే తలవంచని వ్యక్తిత్వం!

సావర్కర్ అంటే నిజాయతి!

సావర్కర్ అంటే నీతి !

సావర్కర్ అంటే ధైర్యవంతుల గుండె చప్పుడు..!

25సంవత్సరాలు ఒంటరి జైలు జీవితం ఎంత కఠినమో అర్థం అవుతుంది.

వీర్ సావర్కర్ లాంటి వారు లక్షల మంది జీవితాలను ధార పోయడంతో వచ్చిన స్వాతంత్ర్యాన్ని చాలా సుఖంగా అనుభవించేస్తున్నాం మనం.

భారత మాతకు జయము!

ఇంతటి దేశభక్తుడి ఆస్తిని బ్రిటిష్ ప్రభుత్వం జప్తు చేసింది..! స్వాతంత్ర్యం వచ్చిన తరువాత వచ్చిన భారతీయ ప్రభుత్వం ఆయన ఆస్తిని ఆయనకు అప్పగించలేదు కూడా.. ప్రధాని ఎవరో చెప్పనక్కరలేదు కదా!

# ఇంటర్నేషనల్ గ్లోబల్ పీస్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ అందుకున్న చెన్నా ప్రమోదిని



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పలువురు పేదలకు సమాజ సేవలు అందిస్తూ మరోవైపు పలు న్యాయ సంబంధిత లీగల్ ఆర్టికల్స్ ను వ్రాసి వివిధ పత్రికలు ద్వారా ప్రజలకు ఉచిత న్యాయ విజ్ఞాన అవగాహనలను అందిస్తున్న నగరానికి చెందిన ఉచిత లీగల్ అవేర్నెస్ పర్సన్, సమాజ సేవకురాలు చెన్నా ప్రమోదినికు అమెరికాకు చెందిన ఇంటర్నేషనల్ గ్లోబల్ పీస్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ పురస్కారాన్ని ప్రదానం చేసింది. విశాఖ పబ్లిక్ లైబ్రరీలో దోమన చిన్నారావు వెల్ఫేర్ సొసైటీ సంస్థ పర్యవేక్షణలో ఈ అవార్డ్స్ కార్యక్రమం నిర్వహించారు. పలు రంగాల్లో విశేష సేవలు అందిస్తున్న వారిని గుర్తించి యూనివర్సిటీకి సిఫారసు చేస్తున్నట్లు డాక్టర్ దోమన చిన్నారావు పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కేజీహెచ్ మాజీ సూపరింటెండెంట్ డాక్టర్. అర్జున, జీవీఎంసీ జోనల్ కమిషనర్ ఆర్. జి.వి.కృష్ణ, మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ, కార్పొరేటర్ గుండపు నాగేశ్వరావు తదితరుల చేతుల మీదుగా చెన్నా ప్రమోదిని ఈ గౌరవ డాక్టరేట్ అందుకుంది. అనంతరం డాక్టర్. చెన్నా ప్రమోదిని మాట్లాడుతూ... తాను చిన్నతనం నుంచి పేదలకు వివిధ సందర్భాల్లో అన్నదానం, వస్త్ర దానం, ఆర్థిక సహాయాలను అందిస్తున్నానన్నారు. తాను చదువుకున్న న్యాయ విద్య ప్రయోజనాలు అందరికీ అందాలనే ఉద్దేశం తో, వివిధ లీగల్ ఆర్టికల్స్ వ్రాస్తూ చట్టాలపై అందరికీ అవ గాహన కల్పించి అందరిలో ఒక ధైర్యాన్ని నింపి సమాజంలో మోసాల బారిన పడకుండా ఉండేందుకు కృషి చేస్తున్నా నన్నారు. ఈ గౌరవ డాక్టరేట్ తో తనలో నూతన ఉత్తేజం వచ్చిందని, తన సేవలు మరింత విస్తృతం చేస్తానని డాక్టర్. చెన్నా ప్రమోధిని తెలిపారు.

ఈ కార్యక్రమంలో నగరానికి చెందిన ప్రముఖులు, అవార్డ్ గ్రహీతలు తదితరులు పాల్గొని పేదలకు సామాజిక సేవలు, ప్రజలకు లీగల్ అవేర్నెస్ కల్పిస్తూ చిన్న వయసులోనే గౌరవ డాక్టరేట్ సాధించిన డాక్టర్. చెన్నా ప్రమోదినిను ఘనంగా అభినందించారు.

# మేలిమి కాంచనం

## (పుట్టినరోజు 16.08.1939)



రంభా ఊర్వశి తలదన్నే రమణీలలామ ఎవరీమె నన్నే వెదకుచు భూమికి దిగిన కన్నిక రతియే కాబోలు.. అదే అందంతో అలాగే భూమికి దిగింది కాంచన.. నింగిలో ఎగిరే విమానం నుంచి ఎయిర్ హెూస్టెస్ రూపంలో వీరాభిమన్యుతో కలిసి ప్రేమించి చూడు అంటూ కళ్యాణమండపానికి..!

అందమైన పొగరు.. సొగసరి..ఆపై గడసరి.. ఒకనాటి సినిమాల నీలాంబరి.. పూజకు వేళాయెరా.. రంగ పూజకు వేళాయెరా అందాల ఆరబోతతో లిబిభక్తతుకారాముని దీక్షను భగ్నం చేసే యత్నంలో.. అతడు పారవశ్యంతో.. బిహాయిగా నిదురించగలిగే పాపగా నీ కడుపున జన్మించు భాగ్యమే లేదాయె తల్లీ.. అనగా బినడుము వంగగా ఒడలు కుంగగా.. సుందర దేహంబి సినిమాలో అస్తిపంజరమ్ము అయినా.. ఎనభై నాలుగేళ్ల వయసులో ఇప్పటికీ కళ తగ్గని మొముతో.. స్త్రీ రూప కాంచనమ్మై విరాజిల్లె..బిమనసే అందాల బృందావనమై..!

నాటి అగ్రనాయకులు నల్గురికీ ఇష్ట సఖిగా వెలిగిన ఈ కౌముది ఎందుకో వేయలేదు సప్తపది.. అవేకళ్లు అలాగే మెరుస్తూ దానగుణంలో నేనంటే నేనే అంటూ మురిసి.. దైవసేవలోనే గడుపుతున్న శ్రీకృష్ణావతారం సత్యభామ మరల మరల ప్రతి ఏడూ ఇలాగే మధుర మధుర గీతం పాడుకుంటూ జన్మదిన వినోదం నూరేళ్ళ పొద్దూ జరుపుకోవాలి ఒకనాటి సుందర వసుంధర..!

**వెండితెర ఉత్తరకు**

**జన్మదిన నమస్సులతో ఎలిశెట్టి సురేష్ కుమార్**

**9948546286**

# విద్యార్థుల్లో భావ వ్యక్తీకరణ, సృజనాత్మకత చాలా ముఖ్యం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విద్యార్థుల్లో చిన్నతనం నుంచే భావ వ్యక్తీకరణ, సృజనాత్మకత చాలా ముఖ్యమని ది బ్రాండ్ ఐకాన్ ఫర్ గ్లోబల్ ఈవెంట్స్ అధినేత వీరూ మామ పేర్కొన్నారు. వైజాగ్ స్కూల్ ఛాంపియన్స్ అండ్ వైజాగ్ మెగా డ్యాన్స్ కాంటెస్ట్ ప్రిలిమ్స్ పోటీలు జరగనున్న నేపథ్యంలో ఎంవిపి కాలని ఇసుకతోట డబల్ రోడ్డు మ్యూజిగల్లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో చదువుతో పాటు భావ వ్యక్తీకరణకు, సృజనాత్మకతకు తల్లిదండ్రులు కృషి చేస్తే అవి వారి సంపూర్ణ మానసిక వికాసానికి తోడ్పడతా యన్నారు. ఎస్ఎస్ఎల్ఎస్ క్రియేషన్స్ అండ్ రెసా వైజాగ్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సహకారంతో మెగా డ్యాన్స్ ఈవెంట్లు నిర్వహిస్తా మన్నారు. క్రియేటివ్ డ్రెస్, టాప్ స్పీకర్, రైమ్స్ పోటీలు, సింగింగ్ సూపర్ కిడ్, వెస్టర్న్ డ్యాన్స్, డ్రాయింగ్ కాంటెస్ట్ తదితర విభాగాల్లో పోటీలు నిర్వహిస్తా మన్నారు. వీటికి సంబంధించిన ఆడిషన్స్ నేడు, రేపు ఎంవిపి కాలని ఇసుకతోట డబల్ రోడ్, ఆక్సిస్ బ్యాంక్ ఎదురుగా ఉన్న మ్యూరీజిగల్లో జరుగుతాయన్నారు. మెగా ఫైనల్ సెప్టెంబర్ ఒకటో తేదీ పోర్ట్ స్టేడియం లోని విశ్వనాథ్ కన్వెన్షన్ లో జరుగుతా యన్నారు. వీటిలో విజేతలకు ఒక లక్ష రూపాయలు బహుమతులుగా అందచేస్తా మన్నారు. ఆసక్తి గల వారు 7207340513, 7013785330 నంబర్లలో తమను సంప్రదించా లన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో మ్యూజిగల్ అధినేత రవికుమార్, ఈవెంట్ ఆర్గనైజర్ సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## బొత్సకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఇటీవల జరిగిన ఉమ్మడి విశాఖ జిల్లాల స్థానిక సంస్థల శాసనమండలి ఉప ఎన్నికలలో ఏకగ్రీవంగా ఎన్నికైన బొత్స సత్య నారాయణను నగరంలో బొత్స నివాసంలో దక్షిణ నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

